 

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం, 28 అక్టోబర్ 2025

పేజీలు 16




ఉరవకొండ ప్రోహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం

పట్టణ నడిబొడ్డున వేకువ జామునే దర్శనమిస్తున్న గొలుసు దుకాణం

# బరితెగించిన మద్యం గొలుసు దుకాణాలు

ఉరవకొండ పట్టణముతో పాటు మండల వ్యాప్తంగా ఊరు వాడ తేడా లేకుండా బరితెగించి మద్యం గొలుసు దుకాణాలు కొనసాగుతున్నాయి. మద్యం దుకాణాల లైసెన్సుదారుల నుంచి అబ్కారీ అధికారులు నెలవారీ ముడుపులు తీసుకుంటున్నారని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో వాళ్ళ అక్రమాలు, ఉల్లంఘనల్ని అడ్డుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు తెరవెనుక వారి అక్రమ మద్యం వ్యాపారానికి సహకారం అందిస్తున్నారు. వారి అండదండలతోనే గ్రామ గ్రామాన మద్యం గొలుసు దుకాణాలు మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నాయి. మద్యం దుకాణాల లైసెన్స్ దారులు, ఎక్సైజ్ అధికారుల మధ్య ముడుపుల బంధం బలపడడంతో ఎమ్మార్పీ కన్నా అధికంగా మద్యం ధరలు పెంచి నిరుపేద, మధ్యతరగతి ప్రజల జేబులకు వారు చిల్లులు వేస్తున్నారు.

**ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తున్న అబ్కారీ అధికారులు**

**మద్యం దుకాణదారులు ఎక్సైజ్ అధికారులు కుమ్మక్కు**

**ఎమ్మార్పీ కన్నా అదనంగా మద్యం ధరలు**

ఉరవకొండ, మేజర్ న్యూస్ :

పట్టణ నడిబొడ్డున ఒక మద్యం దుకాణం పర్మిట్ రూమ్ పేరుతో వేకువ జామునే బహిరంగ అక్రమ మద్యం వ్యాపారం కొనసాగిస్తున్నా ఎక్సైజ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. అయితే నెల నెల ముడుపులు మాకు ముట్ట చెప్పాల్సిందే, మా చేతులు తడపాల్సిందే అన్న చందంగా అబ్కారి అధికారుల పని తీరు కనిపిస్తోంది. మమ్మల్ని ప్రశ్నించేవారు లేరన్న దుస్సాహసంతో లైసెన్స్ దారుల బెల్ట్ దుకాణాలను ప్రోత్సహిస్తున్నారు. వాటిని నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలో కొన్ని లైసెన్సులు దుకాణాలు సమయపాలన గాలికి వదిలేసి ఉదయం 8 గంటలకే తెరుచుకుంటున్నాయి. గ్రామాల్లో బెల్టు నిర్వాహకులు రాత్రి, పగలు, వేళ, పాలా తేడా లేకుండా మద్యం విక్రయాలు జరపడంతో మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆమిద్యాల మద్యం దుకాణంతో కలిపి పట్టణంలో ఐదు మద్యం లైసెన్స్ దుకాణాలు ఉన్నాయి.

మిగతా 3లో

# నేడు శాసనసభ కమిటీ పుట్టపర్తికి రాక..



పుట్టపర్తి, మేజర్ న్యూస్: షెడ్యూల్డ్ కులముల సంక్షేమము కొరకు ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ శాసన సభ కమిటీ నేడు శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటిస్తుందని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యానం 3 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ సమావేశపు హాలులో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజలు మరియు షెడ్యూల్డ్ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు మరియు కార్యకర్తలు ఇచ్చే వినతిపత్రాలు స్వీకరిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో సమావేశం అవుతారని, సమావేశంలో సంక్షేమ పథకాల అమలు, పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ సేవలలో రిజర్వేషన్ల అమలు మరియు షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన ఇతర అంశాలను సమీక్ష నిర్వహిస్తారన్నారు.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ సభ్యుల వివరాలు:** శాసనసభ కమిటీ అధ్యక్షులు కుమార్ రాజా వర్ల, శాసనసభ సభ్యులు కొండ్రు మురళీమోహన్, కొలికపూడి శ్రీనివాస రావు, తాటిపర్తి చంద్రశేఖర్, దేవి వరప్రసాద్, బోనెల విజయచంద్ర, ఎమ్మెస్ రాజు, రోషన్ కుమార్ సొంగ, విజయ్ కుమార్, శాసనమండలి సభ్యులు కావలి గ్రీష్మ ప్రసాద్, బొమ్మి ఇస్రాయెల్, మురళీధర్ మెరిగ లు ఉన్నారు. షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజలు మరియు షెడ్యూల్ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు మరియు కార్యకర్తలు ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ సభ్యులకు ఫిర్యాదులు, వినతి పత్రాలు సమర్పించు అవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలన్నారు.. అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలనికోరారు.

# టిడిపి నాయకుల బరితెగింపు

- రాచానపల్లిలో ఎకరా వ్యవసాయ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలసి లే ఔట్
- అహుడా, పంచాయతీ, ల్యాండ్ కన్వర్షన్ అనుమతులు లేకుండానే ప్లాట్లు వేసి విక్రయాలకు సిద్ధం
- అనుమతులు తీసుకోమంటే... అధికారంలో ఉన్నామని బెదిరింపు దోరణి

అనంతపురము రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీకి చెందిన కొందరు టిడిపి నాయకులు బరిగెతించారు. మా పార్టీ అధికారంలో ఉంది... నిబంధనలు, అనుమతులు పాటించకపోయినా మమ్మల్ని అడిగేదెవరని రెచ్చిపోతున్నారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కొందరూ టిడిపి నాయకులు చేతులు కలిపి.. మేము అధికారంలో ఉన్నాము.. లే ఔట్లకు అనుమతులు లేకపోయినా.. అధికారులకు మా ముఖ్య నాయకులతో చెప్పిస్తామంటూ..మనల్ని ఎవరూ టచ్ ఎవరూ అంటూ ధైర్యమిస్తూ..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :

02



రాచానుపల్లి సర్వే నెం.49లో ఎకరా వ్యవసాయ భూమిలో వేసిన అనాధికార లే ఔట్



# ఆర్టీసీలో షాడో టెర్రర్..

భయాందోళనకు గురవుతున్న డిపో మేనేజర్లు..

తాను చెప్పిందే శాసనమంటూ హుకుం..

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్

అనంతపురం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఆర్ఎంకు మౌత్ పీస్ గా ఓ షాడో అధికారి చెల్లరేగిపోతున్నాడు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా షాడో అధికారి పేరు చెప్పగానే అందరూ హడలిపోయే పరిస్థితి దాపరించింది.

03

## సచివాలయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ తరగతులు

**రాయదుర్గం, రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలో సంబంధించిన గ్రామ సచివాలయ సిబ్బందికి రెండు రోజులు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో కొండన్న తెలిపారు ఈనెల 28 29వ తేదీన రాయదుర్గం మండల పరిధిలో అన్ని గ్రామాల సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి లో రెవెన్యూ కార్యదర్శి సర్పంచులకు తమ పంచ్యాతి పరిధిలో ఆదాయం చేకూర్చే వనరులపై రెండు రోజులు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ శిక్షణ తరగతులకు సంబంధించి అధికారులు తప్పకుండా హాజరు కావాలని లేనిపక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది హెచ్చరించారు.

## మొంథా తుఫాను సహాయ చర్యల కోసం సంప్రదించండి

### మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మొంథా తుఫాన్ తో విస్తృతంగా కురుస్తున్న వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉంది కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటన లో తెలిపారు. అత్యవసర సహాయ చర్యల కోసం మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ (8555079096) కు సమాచారం ఇవ్వాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు. వర్షం కురుస్తున్న సమయంలో అనవసరంగా ఎవరూ బయటకు రావొద్దని , విద్యుత్ స్థంభాలను తాకొద్దని సూచించారు.

## మొంథా తుఫాన్‌పై ముందస్తు చర్యలు

### - డ్రైనేజీ కల్వర్టులలో పూడికతీత



**పామిడి, రూరల్ మేజర్ న్యూస్:** పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు మెంథా తుఫాన్ గురై ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఎంపీడీఓ తేజోత్స్న, డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమ నాయుడు, టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మ నూరు ఈశ్వర్ సోమవారం డ్రైనేజీ కల్వర్టులలో పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు శ్రీకారం చుట్టారు. వర్షపు నీరు ఎక్కడా నిలువకుండా పెన్నాలో ప్రవ హించేలా నారాయణస్వామి వీధి, దుర్గమ్మవీధి, గుండప్పరావు కాలనీ, గుప్తా కాలనీ, బీసీ కాలనీలలో డ్రైనేజీలతో పాటు వంతెనలలో పూడికను తొలగించారు. అలాగే మెంథా తుఫాన్ పై ఆయా ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ పురస్కరించుకొని మండల విద్యాధికారి హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు మరియు క్విజ్ పోటీలను సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు న్యాయ నిర్ణయితలుగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పి శివ శంకర్ దుద్దేకుంట, జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు బి నాగరాజు బెలుగుప్ప, ఎంపియుపి ఉపాధ్యాయులు కే నాగరాజు విరుపాపల్లి వీరి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వ్యాసారచన పోటీలలో మొదటి స్థానం హెచ్ లహరి, జిల్లా పరిషత్ హై స్కూల్ కాలువపల్లి, ద్వితీయ తృతీయ స్థానలు వై ఉష్శ్రీ జి ఉమాదేవి, జిల్లా పరిషత్ హై స్కూల్ బెలుగుప్ప స్థానాలు సంపాదించారు. అలాగే వకృత్వ పోటీలో మొదటి స్థానం పీ స్వాతి జిల్లా పరిషత్ హైస్కూల్ నరసాపురం, రెండో స్థానం బి లక్ష్మీ ప్రసన్న జిల్లా పరిషత్ హై స్కూల్ కాలువపల్లి, మూడోస్థానం ఎస్. ధనలక్ష్మి జిల్లా పరిషత్ హై స్కూల్ బెలుగుప్ప సాధించారు. వ్యాసారచన మరియు వకృత్వ పోటీలలో గెలుపొందిన వారికి తిరిగి క్విజ్ పోటీలో నిర్వహించగా మొదటి స్థానం హెచ్. లహరి జడ్పిహెచ్ హై స్కూల్ కాలువపల్లి, రెండవ స్థానం పి. స్వాతి జిల్లా పరిషత్ హై స్కూల్ నరసాపురం, మూడోస్థానం వై ఉష్శ్రీ జడ్పీహెచ్ స్కూల్ బెలుగుప్ప గెలుపొందారు. వీరు ఈ నెల 30వ తేదీ నియోజవర్గ స్థాయిలో నిర్వహించ పోటీలలో పాల్గొంటారన్నారని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## "పోలీసులు వినియోగించే ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన : ఎస్పీ జగదీష్.

### "ప్రజా సేవే మా పరమావధి -పోలీసులను మీ కుటుంబంలో ఒకరిగా భావించండి"



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ పరిధిలో సోమవారం జరిగిన ఓపెన్ హౌస్ కార్యక్రమం సందడి చేసింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ.జగదీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాధనాల గురించి విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం. పోలీసు విధుల్లో సాంకేతికతతో పాటు శిక్షణ, ఆయుధ వినియోగం పట్ల అవగాహన సమాజ భద్రతకు దోహదపడుతుంది" అని తెలిపారు. షాదీఖానాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో పోలీసు సిబ్బంది వివిధ రకాల అస్త్రాలు, సాధనాలు, సాంకేతిక పరికరాలు ప్రదర్శించారు. సందర్శనకు వచ్చిన విద్యార్థులు, ప్రజలకు సిబ్బంది వాటి వినియోగం, పని తీరు గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్వయంగా విద్యార్థులకు ఆయుధాల గురించి వివరణాత్మకంగా వివరించారు. విద్యార్థులు, పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ ఎస్పీ అన్నారు "ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31 వరకు దేశవ్యాప్తంగా పోలీసు అమరవీరుల వారోత్సవాలు జరుగుతాయి. వీరికి స్మరణార్థం జిల్లాలో కూడా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం. పోలీసు అమరవీరుల స్ఫూర్తి ప్రతి పోలీసులో ఉండాలి. ప్రజా భద్రత కోసం మేము ఎల్లప్పుడూ అంకితభావంతో ఉన్నాం." "ప్రజలకు చెప్పదలచుకున్నది ఒక్కటే పోలీసులు కూడా మీ కుటుంబంలోని సభ్యులే. ఎప్పుడైనా, ఏ సహాయం కావాలన్నా మేము మీకు అండగా ఉంటాం. ప్రజా సేవే మా పరమావధి, ప్రజలు ప్రశాంతంగా జీవించడం మా సంకల్పం." అని జిల్లా ఎస్పీ. తెలిపారు.

## దోచి పెడుతున్నారు...

### పిపీపి విధానంతో యథేచ్ఛగా దోపిడి

### సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వినియోగించుకోని వైనం

**ప్రైవేటు వారికి ధారా దత్తం చేస్తున్న నిధులు**

**ఎవరి వాటా వారిదే......**






**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున పిపిపి విధానంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని ప్రజలపై బలవంతంగా రుద్దేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆ విధానం ద్వారా నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సిటీ స్కాన్ విభాగంలో ఏకంగా సదరు కాంట్రాక్టర్ కు ప్రతినెల లక్షల సొమ్మును కట్టబెడుతున్న వైనం తీవ్ర దుమారం రేపుతోంది.. ప్రధానంగా నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సీటీ స్కాన్ విభాగం పి పి పి ద్వారా కొనసాగుతోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి అనుబంధంగా ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆధ్యాధునికమైన అత్యంత మెరుగైన ప్రత్యేక సిటీ స్కాన్ పరికరం అందుబాటులో ఉంది. అందులోనూ అక్కడ ఉన్న సదరు ప్రత్యేక పరికరం ద్వారా కొన్ని నిమిషాలలోనే అత్యంత ఆధునికమైన విధానంతో మెరుగైన ఫలితాలను అందించేందుకు అవకాశం ఉంది. కానీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పెద్దలు కేవలం సదరు కాంట్రాక్టర్ కు నిధులను కట్టబెట్టే ఉద్దేశ్యంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న కాంట్రాక్టర్ పద్ధతిలో కొనసాగుతున్న సదరు సిటి స్కాన్ పరికరం పూర్తిగా పాతది, మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉన్న ప్రభుత్వ ఆధీనంలోని పరికరంతో పోలిస్తే అత్యంత వెనుకబడింది. ఇక్కడ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సదరు సిటి స్కాన్ పరికరాన్ని కేవలం అత్యవసర పరిస్థితులలో వినియోగించుకుని సాధారణంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వస్తున్న రోగులకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఎలాంటి రుసుము లేకుండా సులువుగా తీసుకునేందుకు అవకాశం ఉంది. కానీ కాంట్రాక్టర్ తో సదరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పెద్దలు చేసుకున్న ఒప్పందం కారణంగా అతనికి నిధుల దోపిడీ చేసేందుకు అదే విధానంతో ముందుకు వెళుతున్నారని దీని ద్వారా ప్రతినెల లక్షలకు లక్షలను అతనికి ధారా దత్తం చేస్తున్నారంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇందుకు సంబంధించి సదరు కాంట్రాక్టర్ నుంచి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పెద్దలకు భారీ మొత్తంలో ముడుపులు అందుతున్నాయని అందుకోసమే వారు ఆ విధానాన్నే కొనసాగిస్తూ ప్రజలకు రోగులకు ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. పి పి పి విధానం ద్వారా తలెత్తే అనేక ఇబ్బందులలో ఇలాంటి వ్యవహారమే ప్రధానంగా ఉంటుందని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పెద్దలు ఇప్పటికైనా కళ్ళు తెరవండని కోరుతున్నారు.

## టిడిపి నాయకుల బరితెగింపు

▸▸ మొదటి పేజీ తరువాయి

నిబంధనలను తుంగలో తొక్కి యథేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుంటున్నారు. రాచానుపల్లి పొలం సర్వే నెం. 49లోని ఎకరా వ్యవసాయ భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు లే ఔట్ వేయడానికి స్థానిక టిడిపి నాయకులను ముందు పెట్టి భూమిని కొనుగోలు చేశారు.అయితే నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిలో లే ఔట్ వేయాలంటే వ్యసాయేతర భూమిగా కన్వర్షన్ చేయించాలి...అహుడా నుంచి అనుమతులు పొందాలి... లేఔట్ భూమిలో పదిశాతం పంచాయతీ అవసరాలకు ఖాళీ స్థలం వదలాలి. ఇలా అన్ని నిబంధనలు... అనుమతులు పొందిన తరువాతనే లే ఔట్ వేయాలి. అనుమతులు పొందే సమయంలో పంచాయతీ, అహుడాకు పన్నుల రూపంలో లే ఔట్ నిర్వాహకులు కట్టే డబ్బుతో ఆదాయం సమకూరుతుంది. కానీ సర్వే 49లో కొనుగోలు చేసిన ఎకరా వ్యవసాయ భూమికి ఎలాంటి అనుమతులు రాకముందే..స్థానిక కొందరు టిడిపి నాయకులు..రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ భూమి మొత్తాన్ని చదును చేసి... ప్లాట్లు విభజించి..ప్లాట్లు హద్దుల రాళ్లు ఏర్పాటు చేసి.. విక్రయాలకు సిద్ధం చేశారు.లే ఔట్‌కు అనుమతులు తీసుకోమని అధికారులు చెప్పిన.... వాటిని స్థానిక టిడిపి నాయకులు ఖతరు చేయడం లేదు. అధికారంలో ఉన్నాము..మమ్మేల్నే అనుతుమలు తీసుకుంటారా అని... ఎదురు ప్రశ్నిస్తున్నారు.

నియోజకవర్గ ముఖ్య నాయకులు కూడా గ్రామస్థాయి పార్టీ నాయకుల సమావేశాల్లో నిబంధనల ప్రకారం వ్యాపారాలు చేసుకోవాలని.. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా..పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా వ్యవహరించద్దని అనేక మార్లు చెప్పినప్పటికి టిడిపి నాయకుల్లో మార్పు వచ్చినట్లు కనిపించడం లేదు. ఇదే తరహాలో రాచానుపల్లి గ్రామంలో అహుడా అనుమతులు లేని మరిన్ని లే ఔట్లపై ఉన్నాయి. ఇలాంటి వాటిపై అహుడా ఉన్నతాధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి... అనుమతులు లేని లే ఔట్లపై కఠినంగా వ్యవహరించాలి. లేకపూఓతే విచ్చలవిడిగా అనాధికారిక లేఔట్లు పెరిగి.. అహుడాకు, పంచాయతీలకు ఆదాయం భారీగా గండి పడే ప్రమాదముంది.

## విఆర్‌కు రూరల్ సీఐ వంశీకృష్ణ

**సీఐ వంశీకృష్ణ పై అవినీతి ఆరోపణలు**

**తన సిబ్బందిపై కక్ష సాధింపు**

**ఈ సీఐ మాకు వద్దు మహాప్రభువు అంటున్న ప్రజలు**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం రూరల్ సీఐ వంశీకృష్ణ పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. తన సైన్యాన్ని రక్షించాల్సిన అధికారి కచ్చ సాధింపులకు పాల్పడుతున్నారని సిబ్బంది వాపోతున్న, జాలి దయ లేని ఈ అక్రమ సీఐ మాకొద్దంటూ పట్టణ ప్రజలు ఉన్నత అధికారులకు ఎన్నో సందర్భాలు పై అధికారులకు ఫిర్యాదు చేసిన ఈ సీఐ ద్వారని మాత్రం మారలేదు. పవిత్రమైన, ప్రజలకు న్యాయం చేసే న్యాయస్థానం అయినటువంటి పోలీస్ స్టేషన్లో జిల్లాలో ఎన్నో ఉన్నాయి. అయితే పట్టణ రూరల్ సీఐ వంశీకృష్ణకు మాత్రం, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పాత్రికేయులు ఎన్నిసార్లు ఫోన్లు చేసిన సీఐ వంశీకృష్ణ మాత్రం స్పందించని ద్వారని కనిపించట్లేదు ఎంతోమంది గుసగుసలు లాడుతున్నారు. ప్రజలను రక్షించాల్సిన బాధ్యత తనపై ఉండి కూడా ప్రజలు సీఐ వంశీకృష్ణకు ఫోను చేసిన స్పందించకుండా వ్యవహరించడంపై ఉన్నతాధికారులు రూరల్ సీఐ వంశీకృష్ణను విఆర్ కి పంపించడంతో, పట్టణ ప్రజలకు, రూరల్ పోలీస్ సిబ్బంది, న్యాయం జరిగిందనే సంతోషం వ్యక్తం అవుతుందని చెప్పుకోవచ్చు. రూరల్ సీఐ వంశీకృష్ణను విఆర్ కు పంపించడంతో ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు.





# సీనియర్ అసిస్టెంట్లకు జీఎస్టీవోలుగా పదోన్నతులు కల్పించాలి

**-పెండింగ్ లో ఉన్న అన్ని క్యాడర్ల సీనియార్టీ లిస్టులను పూర్తి చేయాలి**

**-అర్హులైన అటెండర్లకు జూనియర్ అసిస్టెంట్లుగా అడాక్ పదోన్నతులు కల్పించాలి**

**- జాయింట్ కమిషనర్ కు ది కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి**

**అనంతపురం మేజర్ న్యూస్ :** ది కమర్షియల్ టాక్సెస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు జీఎస్టీవోలుగా పదోన్నతులు కల్పించాలని ది కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కర్నూలు, అనంతపురం డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు భవనారి వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో జాయింట్ కమిషనర్, కర్నూల్ నోడల్ ఆఫీసర్ నీరజకు సోమవారం వినతి పత్రం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్లో ఖాళీగా ఉన్న 6 జీఎస్టీవో పోస్టులను పదోన్నతుల ద్వారా వెంటనే భర్తీ చేయుటకు నామినేషన్ రూల్స్ అడగాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే పదోన్నతులు ద్వారా వచ్చే జీఎస్టీవో ఖాళీలను గురించి.. ప్రస్తుత పదోన్నతులను పెండింగ్లో పెట్టడం సరికాదని తెలియజేశారు. వెంటనే పదోన్నతులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్ సీనియార్టీ లిస్టులను వెంటనే పూర్తి చేయుటకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సంఘ ప్రతినిధులు కోరారు. అర్హులైన 14 మంది అటెండర్లకు అడాక్ పద్ధతిపై జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ ను కోరారు. దీనిపై జాయింట్ కమిషనర్ ,నోడల్ కర్నూల్ నీరజ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ డివిజన్ అధ్యక్షులు కమలాకర్ కార్యదర్శి మురళి, శ్రీకాంత్ అనంతపురం డివిజన్ అధ్యక్షులు శాంతముని, రవిశంకర్ రాజు, రాష్ట్ర కార్యదర్శి కే రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రిజ్వాన్ , ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సిబ్బందికి పలు సూచనలు

## రూరల్ సీఐ వెంకటరమణ



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** సోమవారం గుమ్మగట్ట మండలం భైరవానితిప్ప ప్రాజెక్టు వద్ద నది ఉద్ధృతి, యువకుడి మృతి నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ పరిసరాల్లో బందోబస్తు ఏర్పాటు చేసి గస్తీ ముమ్మరం చేశారు. సందర్భంగా సిఐ వెంకటరమణ మాట్లాడుతూ నీటి ప్రవాహం పెరగడంతో 4 గేట్లు ఎత్తి 3,500 క్యూసెట్లు వేదవతి అగ్రి కి విడుదల చేశారు. గత మూడు నాలుగు రోజుల్లో రిజర్వ్ వాయు లకి ఇన్ ఫ్లూ పెరగడం వల్ల వాణి విలాస్ నుండి సుమారు 6000 క్యూసెట్లు రావడంతో రిజర్ వాయు కి 3900 క్యూసెట్లు చేరుతున్న సందర్భంలో ఎప్పటికప్పుడు అధికారులు వచ్చే ఇన్ ఫ్లూ బట్టి గేట్లు ఆపరేట్ చేస్తూ అధికారులు నదికి విడుదల చేస్తారు గత రెండు మూడు రోజులు జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకొని సందర్శకులు వచ్చి చూసే సందర్భంలో ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది వేపులపర్తి క్రాస్ వద్ద రోడ్డును ముళ్ల కంచెలు వేసి మూసివేశారు. సోమవారం సిబ్బందిని పర్యవేక్షించి, తగు సూచనలు చేశారు.

# బరితెగించిన మద్యం గొలుసు దుకాణాలు

▸▸ మొదటి పేజీ తరువాయి



ఆమిద్యాలలో ఉదయాన్నే తెరుచుకున్న భవాని వైన్స్

ఈ నేపథ్యంలో మద్యం విక్రయాలు భారీగా పెంచుకొని సొమ్ము చేసుకునేందుకు దుకాణాదారులు అడ్డదారులు తొక్కుతున్నారు. దీంతో గ్రామ గ్రామాన గొలుసు దుకాణాలకు తలుపులు తీశారు. మండలంలో షేక్షాన్నిపల్లి, చిన్న ముష్టూర్, నెరమెట్ల, రాకెట్ల, నింబగల్లు, వెలుగొండ కోనాపురం తదితర గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. గొలుసు నిర్వాహకులు ఒక్కో బాటిల్ పై రూ.10ల నుంచి రూ.20ల వరకు అదనంగా దోచేస్తూ నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాలను ఛిద్రం చేస్తున్నారు. మామూళ్లకు అలవాటు పడ్డ అబ్కారీ అధికారులు కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నారన్న ఆరోపణలు అధికార పార్టీ నాయకుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే అమ్మే విధంగా చర్యలు చేపట్టి, మద్యం గొలుసు దుకాణాలను కూకటి వేళ్లతో ప్రకటించాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు. **వివరణ :** ఎక్సైజ్ సీఐ రవిచంద్ర ను అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, పర్మిట్ రూమ్ చాటున బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్నారని, అందుకు ఎక్సైజ్ అధికారులకు నెల నెల మామూళ్లు అందుతున్నాయని వివరణ కోరగా, నెల మామూల్లు మాకు అందడం లేదని, ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మే విధంగా, పర్మిట్ రూమ్ ముసుగులో గొలుసు దుకాణం నిర్వహిస్తే వాటిని నియంత్రిస్తామని తెలిపారు.

# ఆర్టీసీలో షాడో టెర్రర్...

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం జిల్లాలోని వివిధ డిపోల మేనేజర్లు ఈ షాడో నుంచి ఫోన్ రాగానే భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఏమి అడుగుతాడో తెలియదని, డిపో మేనేజర్లు అన్నది కూడా లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడటం పట్ల వారు ఈ షాడో అధికారి వ్యవహార శైలిపై గుర్రంటున్నారు. రీజినల్ మేనేజర్ కు ఫిర్యాదు చేద్దామంటే ఇతనే ఆర్ ఎం కు మౌత్ పీస్ గా వ్యవహరిస్తుండడంతో గమ్మునుండి పోతున్నారు. ఇక కార్మికుల పరిస్థితి మరింత దారుణం.

**జోనల్ చైర్మన్ జోక్యం చేసుకునేనా..? :** అనంతపురం ఆర్ఎం కార్యాలయం లో చిలరేగిపోతున్న షాడో అధికారికి కళ్లెం వేయాలంటే జోనల్ చైర్మన్ జోక్యం చేసుకోవాలని ఆర్టీసీ వర్గాలు ముక్తకంఠంతో కోరుతున్నాయి. ఆర్ ఎం అండదండలు ఉండడంతో అతన్ని ఎవరు ఏమి చేయలేని పరిస్థితి ఉందని, జోనల్ చైర్మన్ దృష్టి సారించి అతని స్థానంలో వేరొకరిని నియమిస్తే తప్ప తమ మనోవేదన తీరని వాపోతున్నారు. మరి జోనల్ చైర్మన్ పూల నాగరాజు చర్యలు తీసుకునేరా..?

# కూటమి ప్రభుత్వంలో విలేకరులకు రక్షణ కరువు

**- విలేకరి పెద్దన్నను కులం పేరుతో దూషించిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్**

**- ప్రజా ప్రతినిధుల పేర్లు చెబితే భయపడేది లేదు**

**- ఇసుక, ఎర్రమట్టి దందా జరుగుతుంటే కనిపించలేదా?**

**-లక్షలు, కోట్లు ఖర్చు చేసి ఇచ్చిన లేఔట్స్‌ను ఎర్రమట్టిగా విక్రయిస్తున్నారా? - మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని



ప్రజలకు, ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతుందని, జరుగుతున్న అక్రమాలను నిర్భయంగా వార్తలు రాసే విలేకరులకు రక్షణ లేకుండా పోతుందని మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ అన్నారు.బుక్కరాయసముద్రం మండలం పసులూరు గ్రామంలో ఎర్రమట్టి అక్రమ దందాదారుల చేతిలో బెదిరింపులకు గురైన ప్రజాశక్తి విలేకరి పెద్దన్నను మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు.జరిగిన సంఘటనపై వెంటనే బుక్కరాయసముద్రం ఎస్సై రామ్‌ప్రసాద్‌తో చరవాణిలో మాట్లాడి, భౌతిక దాడికి పాల్పడి కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. అనంతరం జగనన్న కాలనీలో టిడీపీ కార్యకర్తలు అక్రమంగా ఎర్రమట్టిని తరలించిన లేఔట్స్‌ను ఆయన పరిశీలించారు. శైలజానాథ్ మాట్లాడుతూ దళిత కులానికి చెందిన ప్రజాశక్తి విలేకరి పెద్దన్నపై దాడికి యత్నించి, దూషించడంతో పాటు, అక్కడ ఉన్న మహిళలను అనుచిత పదజాలంతో మాట్లాడారు. జగనన్న కాలనీలో నెలలుగా జరుగుతున్న ఎర్రమట్టి అక్రమ రవాణాపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ లేఔట్స్‌లో యథేచ్ఛగా జరుగుతున్న ఈ దందాపై కనీసం ఎమ్మెల్యేకు తెలియదా అని వారు ప్రశ్నించారు.ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతూ సమాజానికి అన్యాయం జరుగుతుంటే, దానిపై స్పందించాల్సిన ప్రజా ప్రతినిధులు మౌనం పాటించడం ఆందోళన వ్యక్తం చేశారు

# స్పందనకు పలువురు అధికారులు డుమ్మా

**ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్న పలువురు మండల అధికారులు**

**ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న పలువురు మండల అధికారులు**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను తీర్చడానికి ప్రతి సోమవారం ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పందన అనే ప్రభుత్వ కార్యక్రమానికి పలువురు అధికారులు సోమవారం డుమ్మా కొట్టారు... ప్రజా సమస్యల పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు అఘోర అగమ్యాచారంగా మారింది.. ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యక్రమానికి అర్జీదారులు వచ్చే సమయానికి అధికారులు తాసిల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదు.. సోమవారం స్పందనకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధనుంజయ, హౌసింగ్ ఏఈ,, పశు వైద్య అధికారి, ఏపీవో రామకృష్ణ హాజరయ్యారు.. మిగతా మండల అధికారులు డుమ్మా కొట్టారు.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహించే ప్రజాస్పందనకే మండల అధికారులు డుమ్మా కొట్టడం మండలంలో చర్చినిశమైంది.

# నగరపాలక సంస్థ గ్రీవెన్స్ కు 6 అర్జీలు

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్కు 6 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తామని నగరపాలక సంస్థ ఉప కమిషనర్ సావిత్రి ఎస్ ఈ రాజ శేఖర్ తెలిపారు.

# రోడ్డుపై హిజ్రాల ధర్నా

**హిజ్రాలు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం**

**హిజ్రా ముసుగులో దందా చేస్తున్న అసిఫ్ అరెస్టుకు డిమాండ్**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో హిజ్రాలు బస్ స్టాండ్ వద్ద రోడ్డు పై బైఠాయించి ధర్నా నిర్వహించారు. వచ్చిపోయే బస్ లకు అడ్డగిస్తూ, వంటిపై పెట్రోల్ పోసుకుని నిరసన తెలిపారు. అనంతపురంలో హిజ్రా ముసుగులో దందా నిర్వహిస్తున్న ఆసిఫ్‌ను అరెస్ట్ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డిఎస్పి కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన చేపట్టారు. ఆసిఫా అనే వ్యక్తి హిజ్రాలను భయ భ్రాంతులకు గురి చేసి ప్రతినెలా లక్షలు వసూలు చేస్తున్నాడని ఆరోపిం చారు. డబ్బుల కోసం బెదిరింపులకు గురి చేస్తున్నాడని, ఇవ్వని వారిపై దాడు లు చేయిస్తున్నాడన్నారు. అపర్ణ ఇంట్లోకి దూరి సామగ్రిని పగల కొట్టి చంపుతానంటూ బెదిరించినట్లు తెలిపారు. మీరు ఎక్కడికి వెళ్లిన న్యాయం జరగదు, ఆ స్టేషన్లకు నేను కొనేశానని, ఎదురు తిరిగిన వారిని చంపేసి రైలు పట్టాల మీద వేస్తానని ఫోన్ చేస్తున్న దన్నారు. కంప్లైంట్ ఇచ్చిన వారి చేతి మీద ఈ వీపు మీద కత్తితో కోస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఆధారాల తో సహా ఇస్తమని వెంటనే ఆ వ్యక్తిని అరెస్టు చేయాలని కోరారు. ఆ వ్యక్తి నుంచి ప్రాణ హాని ఉందని రక్షణ కల్పించాలని పోలీసుల కాళ్లు పట్టుకొని వేడుకున్నారు.

# గుండ్లపల్లి వేదావతి నది వద్ద హెచ్చరిక బోర్డు




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బీటీపీ ప్రాజెక్టు నుండి నీళ్లు వదలడంతో మండల పరిధిలోని ఎన్ గుండ్లపల్లి గ్రామ సమీపం లో ఉన్న వేదవతి హగరి నది వద్ద తహసిల్దార్ అనిల్ కుమార్ ఆదేశాలు మేరకు వేదవతి నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. కావున దయచేసి ప్రజలు నదిని దాట వద్దంటూ, అలాగే వాహనాల మీద ప్రయాణించవద్దని సోమవారం వీఆర్వో రమేష్ బాబు, హెచ్చరిక బోర్డు పెట్టడం జరిగింది.

# మున్సిపల్ కమిషనర్ పై విరుచుకుపడ్డ టీడీపీ యువనేత ఉన్నం మారుతి చౌదరి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ అవినీతిని ప్రశ్నిస్తే నా షాపులో తొలగిస్తానంటావా అంటూ కమిషనర్ పై టిడిపి యువ నేత ఉన్నం మారుతి చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉన్నం మారుతి చౌదరి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి మాట్లాడారు. నన్ను అక్రమదారునిగా చూపించాలని, చిచ్చు పెట్టాలని కుట్ర పన్నుతున్నారు. దమ్ముంటే కొట్టండి చూద్దాం, నేనొక్కడినే వస్తానంటూ సవాల్ విసిరాడు.

## ప్రజల నుండి వచ్చే అర్జీలకు నాణ్యమైన పరిష్కార మార్గాన్ని చూపాలి...

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**

**పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 565 ప్రజల నుంచి అర్జీల స్వీకరణ...**




అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించిబాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ఓ. ఆనంద్ ఆదేశించారు. అర్జీలను స్వీకరించిన తర్వాత వాటిని పరిశీలించి నాణ్యమైన పరిష్కార మార్గాన్ని అర్జీదారులకు చూపాలనిసూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలోవివిధసమస్యలపై ప్రజలు అందజేసిన 565అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు తగు చర్యల నిమిత్తం ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధ ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధికప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పి జి ఆర్ ఎస్)లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్,జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున, రామ్మోహన్, ఆనంద్, వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వ రమ్మ, వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కడుపులోని కూతుర్ని చంపుకోవడం అమానుషం

**కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు**




కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : గర్భంలోని శిశువు ఆడ అని తెలిసిన అబార్షన్ పేరుతో బ్రూణ హత్య కావించడం అమానుష చర్యని ఆర్డిఓ వసంత బాబు పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం బ్రూణ హత్యలపై లింగ నిర్ధారణ నిషేధ కమిటీ సమావేశం ఆర్డిఓ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లు, మందుల షాపులు నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి గట్టిగా హెచ్చరించాలని ఆదేశించారు. అబార్షన్ల కోసం విచ్చలవిడిగా మందులు అమ్ముతున్న మెడికల్ స్టోర్ లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. లింగ నిర్ధారణకు పాల్పడితే జైలు శిక్ష తప్పదు అన్నారు. ఆడ పిల్లలపై వివక్షను తొలగించేందుకు పాఠశాలలు కళాశాలలో గ్రామ గ్రామాన అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రాజేష్ కుమార్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ లక్ష్మి నారాయణ, గైనకాలజిస్ట్ వైద్యాధికారి ప్రసన్న భారతి, ఆర్డిటి గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేత, హిమాన్షు హాస్పిటల్ గైనకాలజిస్ట్, సిడిపిఓలు ప్రసన్నలక్ష్మి, పద్మావతి, నాగమణి, పద్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, లైన్స్ క్లబ్ నెంబర్ కంబాల తిమ్మారెడ్డి ఆరోగ్య సహాయకుడు జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## మంజునాథ దేవాలయంలో కార్తీక మొదటి సోమవారం పూజలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా మొదటి సోమవారం పురస్కరించుకొని శ్రీ మంజునాథ స్వామి వారికి ఉదయం నుంచి పంచామృతాభిషేకం, విశిష్ట పూజా కార్యక్రమంలో నిర్వహించారు. అంతరం స్వామివారిని పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం మంగళహారతి ప్రసాద వితరణ కార్యక్రమం మరియు రాత్రికి భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.

# గార్లదిన్నెలో ఎస్సై గౌస్ ఓవర్ యాక్షన్!!

**"నీ భర్త ఏమైనా నా జేబులో ఉన్నాడా నీకు ఇవ్వడానికి?"**

**న్యాయం కోసం వెళ్లిన బాధితురాలిపై దురుసు ప్రవర్తన!!**

**ఎస్పీ జోక్యం తర్వాతే కదిలిన పోలీసులు!!**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా గార్లదిన్నెలో ఓ మహిళకు పోలీసుల నిర్లక్ష్యం తీవ్ర ఆవేదన కలిగించింది. తన భర్త వదిలేసిన, విషయమై న్యాయం కోసం రెండు నెలలుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న బాధితురాలు చివరికి అధికారుల దురుసు ప్రవర్తనకు గురైంది. తన సమస్య పరిష్కారం కావడం లేదని గార్లదిన్నె పోలీస్ స్టేషన్లో ఎస్సై గౌస్ వద్దకు వెళ్లిన బాధితురాలు, సహాయం కోరగా ఆయన నోటి దురుసుగా మాట్లాడుతూ... "నీ భర్త ఏమైనా నా జేబులో ఉన్నాడా నీకు ఇవ్వడానికి?" అంటూ ఎగతాళిగా మాట్లాడినట్లు బాధితురాలు తెలిపింది. తనకు జరిగిన అన్యాయాన్ని,పట్టించుకోని ఎస్సై ప్రవర్తనపై బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. చివరికి పరిస్థితి చూసి బాధితురాలు జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించింది. ఎస్పీ గారిని స్వయంగా కలిసి తన బాధను వివరించింది. విషయం గమనించిన జిల్లా ఎస్పీ. జగదీష్, వెంటనే సీఐ కౌలుట్లయ్యకు కేసు నమోదు చేయాలని ఆదేశించారు.

అనుసంధానంగా సీఐ గారు ఎస్సై గౌస్‌కు వరకట్నం వేధింపుల కేసు నమోదు చేయాలని సూచించినప్పటికీ, కేసు నమోదు కాకపోవడంతో బాధితురాలు మరుసటి రోజు మళ్లీ ఎస్పీ కార్యాలయానికి చేరి తన ఆవేదన వ్యక్తం చేసింది.



ఎస్పీ మరోసారి సీరియస్‌గా తీసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ కార్యాలయం వద్ద మీడియాతో బాధితురాలు మాట్లాడుతూ, "నా భర్త నన్ను వదిలేశాడు, ఆయన తల్లిదండ్రులు మాత్రం నాకు అండగా ఉన్నారు. కానీ పోలీసులు మాత్రం సహాయం చేయడం లేదు. ఎస్ఐ గౌస్ నన్ను ఎగతాళి చేస్తూ మాట్లాడుతున్నారు," అంటూ కన్నీరు మున్నీరుగా విలపించింది. తనకు న్యాయం జరగాలని, పోలీసుల పై, తగిన చర్యలు కావాలని బాధితురాలు కోరింది. న్యాయం కోసం పోలీసుల వద్దకు వెళ్లిన బాధితురాలు ఎగతాళికి గురవడం చట్టసంరక్షణ వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. ఎస్పీ గారు సత్వరంగా స్పందించి కేసు నమోదు చేయమని ఆదేశించడం అభినందనీయం. కానీ,ఉన్నత స్థాయిలో ఉన్న పోలీసులు ఇలా, ఎగతాళి చేస్తూ, వ్యవహారాలు కొనసాగిస్తే ప్రజా విశ్వాసం కోల్పోతుంది. బాధితురాలికి న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.



# సమావేశాలతోనే సరి

**సమస్యలు మాత్రం తీరడం లేదు.**

**మున్సిపల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యుల ఆవేదన**

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రతినెలా సమావేశాలతోనే సరిపోతోందని, సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు మాత్రం తీరడం లేదని , ఇంత మాత్రానికి సమావేశాలు ఎందుకో అంటూ కౌన్సిల్ సభ్యులు పెదవి విరుస్తున్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం భవనంలో మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప అధ్యక్షతన సోమవారం మున్సిపల్ సాధారణ సమావేశంతో పాటు అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సాధారణ అజెండాలోని 19 అంశాలు, అత్యవసర సమావేశ అజెండాలోని 17 అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. తదుపరి జరిగిన జీరో అవర్ లో కొంతమంది సభ్యులు సమస్యలపై గళం విప్పారు. ప్రతినెలా జరిగే సమావేశంలో ప్రధాన రోడ్లలో స్పీడ్ బ్రేకర్లు వేయాలని, పే అండ్ యూజ్ లెట్రిన్ లు కట్టాలని, తాగు నీటి సమస్య, వీధి దీపాల ఏర్పాటు, పైపులైన్ లీకేజీలతో కాలుష్యం అవుతున్న తాగునీరు, రోడ్లపై సంచరించే పశువులు, పందులు, కుక్కలు, గాడిదల బెడద గురించి పదేపదే అధికారుల దృష్టికి తీసుకెళుతున్నా పనులు మాత్రం జరగడం లేదని 12వ వార్డు, 29వ వార్డు కౌన్సిలర్లు బండి అజయ్, పొరాళు గోవిందరాజులు ఆరోపించారు. కొత్తగా వితంతు పింఛన్లు సైతం ఇవ్వడం లేదని, అందుకు ప్రభుత్వం కటాఫ్ తేదీని నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని 29వ వార్డు కౌన్సిలర్ గోవిందరాజులు ప్రశ్నించారు. కటాఫ్ తేదీ కంటే ముందు భర్తలు మృతి చెందిన మహిళలు వితంతువులు కారా? ఇదెక్కడి చోద్యం అని ప్రశ్నించారు. మల్లాపురం లే అవుట్ లో వీధి దీపాలు వేయడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారని అధికారులకు గుర్తు చేశారు. అలాగే పైపులైన్ లీకేజీతో తాగునీరు కలుషితం అయిన వాటిని బాటిళ్లలో తెచ్చి మహిళలు చూపుతున్నారని తెలిపారు. సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు సమావేశాల్లో చెప్పిన మేరకు చేతల్లో చూపడం లేదన్నారు. పట్టణ సుందరీకరణ లో భాగంగా ప్రధాన రహదారిలోని డివైడర్ లో మట్టితీతకే రెండు నెలల కాలవ్యవధి దాటిపోయిందని, వర్షాకాలంలోగా కొత్తమట్టిని వేసి మొక్కలు నాటి ఉంటే బాగా పెరిగేవని, ఎందుకు జాప్యం అవుతోందంటూ గోవిందరాజులు ప్రశ్నించారు. కణేకల్లు రోడ్డులో రోడ్డుకు ఆనుకుని నేమ్ బోర్డులు పెడుతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పట్టణాభివృద్ధిలో భాగంగా మూడేళ్ల క్రితం సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోతే.. పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ఎలా ముందుకొస్తారని 12వ వార్డు కౌన్సిలర్ బండి ఆజయ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పై సమస్యలకు మున్సిపల్ కమీషనర్ సమాధానం ఇస్తూ కూటమి ప్రభుత్వంలో 91 మంది వితంతువులకు కొత్తగా పింఛన్లు ఇచ్చినట్లు తెలిపారు. తాగునీటి కలుషితం పై ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. పెండింగ్ బిల్లులను చెల్లించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

**మెప్మాలో పెచ్చరిల్లుతున్న అవినీతి:** పొదుపు సంఘాల మహిళలకు విరివిగా బ్యాంకు రుణాలు ఇప్పించి...మహిళా సాధికారత కు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తుంటే స్థానిక మెప్మా శాఖలో మాత్రం అవినీతి పెచ్చరిల్లి పోతోందని 23వ వార్డు కౌన్సిలర్ పద్మజ ధ్వజమెత్తారు. అవసరం ఉన్న వారికి బ్యాంకు రుణాలు ఇప్పించకుండా వారికి కావాల్సిన వారికి మాత్రమే బ్యాంకు రుణాలు ఇప్పిస్తున్నారని ఆరోపించారు. అంతే కాకుండా ఓ గ్రూపు సభ్యులతో సంతకాలు చేయించుకొని, వారికి తెలియకుండా ఏకంగా రూ.2.50 లక్షలు బ్యాంకు రుణం తీసుకుని ఓ ఆర్పీ తన సొంతానికి వాడుకున్న విషయాన్ని ఆ గ్రూపు సభ్యులు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. అది కూడా ఆ గ్రూపులోని 10 మంది సభ్యులు కలిసి రుణం ఇవ్వాలని బ్యాంకు అధికారులను కలిసి అడిగినప్పుడే ఈ తతంగం బహిర్గతమైందన్నారు. గ్రూపు సభ్యులను మోసం చేయడం సమంజసమా? అంటూ మెప్మా నారాయణరెడ్డిని ప్రశ్నించారు. పేదింటి మహిళలను మోసం చేసిన ఆర్ పీ బాగోతాన్ని ఆధారాలతో సహా బయటపెడతానని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చేర్మెన్ శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు , కో ఆప్షన్ సభ్యుల తో పాటు కమీషనర్ దివాకర్ రెడ్డి, డీఈ పొరాళు సురేష్, ఏఈ నరసింహులు, శానిటరీ ఇన్స్పెక్టర్ రవీంద్రయాదవ్, ఎంఈఓ 2 వెంకటరమేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాడిపత్రి యువకుడికి గూగుల్‌లో ఉపాధి

**- రూ.2.25 కోట్లు వార్షిక వేతనం**



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణానికి చెందిన వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి, అంబికా దంపతుల కుమారుడు సాత్విక్ రెడ్డి గూగుల్ లో ఉపాధి సాధించాడు.సాత్విక్ రెడ్డి న్యూయార్క్ లోని స్టోనీ బ్రోక్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. కాలిఫోర్నియాలోని గూగుల్ కంపెనీలో ఉపాధి సాధించారని తండ్రి కొనుదుల రమేష్ రెడ్డి సోమవారం 'మేజర్ న్యూస్' తో పంచుకున్నారు.వార్షిక వేతనం రూ.2.25 కోట్ల అందుకోనున్నట్లు వెల్లడించారు. సాత్విక్ రెడ్డి గూగుల్ కంపెనీలో ఉద్యోగం సాధించడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పోలీస్ స్టేషన్లో సాంకేతికత గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు ఎస్ఐ శివ, ట్రైనింగ్ ఎస్ఐ మహేష్ సోమవారం ( ఓపెన్ హౌస్) పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డ్స్, సీసీ కెమెరాలు గురించి, సెట్, డయల్ 100, ట్యాబ్ లు గురించి మరియు స్టేషన్లో ఉన్న లాకప్ గురించి విద్యార్థులకు చూపిస్తూ వాటి పనితీరు గురించి తెలుపుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవింద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శివ శంకర్ నాయక్, పోలీసులు శివ, మాబుబాషా, జయసుధ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వం

- స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారం కోసం కదిరిలో పీజీఆర్ఎస్ కార్యక్రమం • జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్
- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, కదిరి ఎమ్మెల్యే
- ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారం కావాలన్నదే లక్ష్యం
- పి జి ఆర్ ఎస్ లో 551 వినతులు

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** సమస్యల ఆవశ్య కతను గుర్తించి, నిర్లక్ష్యం వహించ కుండా పిజిఆర్ఎస్ లో అందిన ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమ వారం కదిరి ఆర్డీఓ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, మౌర్య భరద్వాజ్, స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకటప్ర సాద్, ఆర్డిఓ వీవిఎస్ శర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.కార్యక్రమం ప్రారం భానికి ముందు పిజిఆర్ఎస్ కార్యక్రమ నిర్వహణకు ఆర్డీఓ కార్యాలయంలో మండల వారీగా మున్సిపల్ వార్డుల నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రజల అర్జీల నమోదు శిబిరాలను, అక్కడి ఏర్పాట్లను స్థానిక శాసనస భ్యులు, ఎస్పీ, జేసి, ఆర్డీఓలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ఆర్డీవో కార్యాలయం ఆవర ణలో కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, ఎస్పి ఎస్. సతీష్ కుమార్, స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్, జేసి మౌర్య భరద్వాజ్ లు మొక్క లు నాటారు.అనంతరం అధికా రులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువగా అందించాలనే ఉద్దేశం తో ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నా కూడా స్థానిక సమస్యలను స్థాని కంగానే పరిష్కారానికి అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖకు సంబంధించిన అర్జీలను సత్వరం పరిష్కరించడమే ధ్యేయంగా ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొ న్నారు.

**స్థానికంగానే సమస్యలు పరిష్కరించాలని పిజిఆర్ఎస్ కార్యక్రమం..**

**ఎమ్మెల్యే కందికుంట :** నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యలను సత్వరం పరిష్కరిం చాలనే ఉద్దేశంతోనే నియోజకవర్గస్థాయిలో పిజిఆర్ ఎస్ ను నిర్వహించినట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కార్యక్రమం లో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యల సత్వర పరిష్కారం ధ్యేయంగా కృషి చేయడానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్వయంగా కార్యక్ర మంలో పాల్గొన్న తర్వాత కార్యాల యంలోకి రాలేని వారి వద్ద నుంచి అది ఒక కార్యాలయం బయటకు వచ్చి ఉన్న వికలాంగులు ప్రజల నుంచి ఎమ్మెల్యే ఫిర్యాదుల స్వీకరిం చారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్క సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ప్రజలనుంచి స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్లైన్ లో నమోదు చేసి వెంటనే పరిష్కార మార్గానికి చర్యలు చూపుతు న్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొనడం జరిగింది. పిజిఆర్ఎస్ కార్య క్రమంలో పాల్గొన్న అధికారులకు, ఫిర్యాదిదారులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ భోజన వసతిని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కదిరి డిఎస్పి శివన్నా రాయణ స్వామి, మండలాల తాసిల్దార్లు ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు వీఆర్వోలు తదిత రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అందిన కొన్ని విజ్ఞప్తులు కదిరి మండలం కూటగూ ళ్లకు చెందిన పి గంగన్న కూటగూళ్లలో నిర్మిస్తున్న ఆర్ఓబి బ్రిడ్జికి తన భూమిని తీసుకున్నారని, ఇంక ను నష్టపరిహారం మంజూరు కాలేదని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే నష్టపరిహారం మంజూరు చేయించవ లసినదిగా కలెక్టర్కి అర్జీ సమర్పించారు.

నల్లచెరువు మండలం ఉప్పర్లపల్లికి చెందిన ఎం రాఘవేంద్ర తన తండ్రికి సంబంధించిన భూమిని ఇతరుల పేరుపై పాస్ బుక్ చేసుకున్నారని, విచారణ చేసి తమ భూమి తమకు చెందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు కి అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 551 దరఖా స్తులు రాగా వాటిపై తగు చర్య తీసుకుని పరిష్కరించే నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.



## చియా సీడ్ సాగుపై కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట, జిల్లా కలెక్టర్

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు సోమవారం చియా సీడ్స్ సాగు విధానంపై ముద్రించిన కరపత్రాలను సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాము నాయకులు ఆవిష్కరించారు. రైతులు చియా సీడ్స్ పంట సాగు చేస్తే కలిగే ప్రయోజనాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృ తంగా అవగాహన కల్పించాలని అధికారులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలోకదిరి ఆర్డిఓ వీవీఎస్ శర్మ, కదిరి ఏడిఏ సనావుల్లా, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ..



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలని ఎంఈఓ బొలె ప్రసాద్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాల లో 25 మంది విద్యార్థులు ఉన్నారని, విద్యా ప్రమాణాలు బాగా ఉన్నవని, ఎండిఎం ను అన్ని రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. రికార్డ్స్ అన్ని సక్రమంగా ఉన్నాయని పాఠశాల పూర్వపు రికార్డులు ఆయా రికార్డులు పాఠశాల యొక్క అభివృద్ధి బాగా ఉన్నదని, అదే ప్రాం గణంలో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.

## విద్యార్థులకు క్రీడాదుస్తులు అందజేత



**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1956 లో ఏర్పడింది. ప్రస్తుతం 2025 -26 విద్యా సంవత్సరం తో ఈ పాఠశాల 70 వసంతాలు నిండాయి. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు హర్షవర్ధన్ రెడ్డి రూ. 7500 విలువ చేసే 15 జతలు క్రీడా దుస్తులు పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ప్రధానోపాధ్యాయురాలు శశికళ రూ.2వేలు విలువ చేసే 2 వాలీబాల్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. శశికళ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ జగదీష్, వ్యాయామ ఉపాధ్యాయులు రామ్మూర్తి నాయక్, మారుతీ ప్రసాద్, శేషాద్రి, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, సాయి శంకర్, ఉపేంద్ర ఇతర ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే గేటును ఢీకొన్న టూరిస్ట్ బస్సు.. తప్పిన ప్రమాదం.



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ముదిగుబ్బ లోని పుట్టపర్తి రహదారిలో ఉన్న రైల్వే గేటు ను సోమవారం మధ్యాహ్నం ఓ టూరిస్ట్ బస్సు ఢీకొనడంతో భయంకర పరిస్థితి నెలకొంది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మవరం నుంచి నరసాపురం వెళ్లే ఎక్స్ప్రెస్ రైలు స్థానిక రైల్వే స్టేషన్ కు వస్తున్న సమయంలో రాకపోకల నియంత్రించడానికి గేటు లోని సిబ్బంది గేటును మూస్తున్న సమయంలో పుట్టపర్తి వైపు వెళుతున్న టూరిస్ట్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా, అతివేగంగా, చుట్టుపక్కల వారు వారి స్తున్న గమనించగా వేగంగా నడపడంతో మూతపడుతున్న గేటును ఢీకొనడంతో గేటు దెబ్బ తినడం జరిగిందన్నారు. బస్సు రైల్వే ట్రాక్ పై ఉన్న సమయంలో ఎక్స్ప్రెస్ రైలు వచ్చిన పెద్ద ప్రమాదం సంభవించేదని వారు తెలిపారు. రైలు గేటు ను ఢీకొన్న బస్సు ను తక్షణమే అక్కడి నుంచి తరలించడంతో పెద్ద ప్రమాదం నుంచి ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. బస్సు ఆగిన సమయంలో రైలు ఢీకొని ఉన్న అందులో ప్రయాణికులు ప్రాణాలు గాలిలో కలిసిపో యేవని వారు అన్నారు. ప్రయాణికుల భద్రత పాటించకుండా నిర్లక్ష్యంగా వాహనం నడిపిన డ్రైవర్ ను కఠినంగా శిక్షించాలని వారు కోరారు.




# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ సేవలు చరిత్రలో చిరస్మరణీయం.
- పండుగ వాతావరణంలో డా. అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం.
- ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామీ.

**మడకశిర, మేజర్ న్యూస్:** భారత దేశ పౌరుల తలరాతలు మార్చే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలో బేగార్లపల్లి, రత్నగిరి గ్రామాలలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి ,చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల ప్రసాద్ రావు , నందిగామ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, రైల్వే కోడూరు విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,పామూరు ఎమ్మెల్యే అసెంబ్లీ ఎస్సీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కుమార్ రాజా, శ్రీకాకుళం ఎమ్మెల్సీ గ్రీష్మ ,పార్వతీపురం ఎమ్మెల్యే భువనేలా విజయ్ చంద్ర, పూతలపట్టు ఎమ్మెల్యే కొండ్రు మురళి మోహన్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నంది కొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నలవల్ల విజయశ్రీ, పాల్గొన్నారు, ఈ సందర్భంగా తొలుతగా రోళ్ల మండలంలోని రత్నగిరి గ్రామంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బేగార్లపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అదే విధంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు పెద్ద ఎత్తున జ్యోతుల మోస్తూ ఊరేగింపుగా వెళ్లి ఎమ్మెల్యేలు ఎంపీలకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేశారన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఇంత అద్భుతంగా ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఈ వేదికకు రావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక రుగ్మతలు గతంలో ఉండేవని ప్రధానంగా తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థ ఉండేదని దళితులు చెప్పులు చేత్తో పట్టుకొని దొరల ముందు పోయే నీచ సంస్కృతిని కూకటివేళ్లతో సహా పె కిలించిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆయన తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వమం లో డాక్టర్ సుధాకర్ అడిగిన పాపానికి రోడ్డుమీద కొట్టి చంపేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ అనంత బాబు దళిత డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేస్తే పార్టీ నుండి ఎటువంటి చర్య తీసుకోకుండా ఇప్పటికి ఎమ్మెల్సీగా కొని సాగిస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ దళిత, బీసీల అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, జ్యోతిరావు పూలే వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలతో తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు , మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, అన్ని అనుబంధ కమిటీ నాయకులు, డైరెక్టర్లు, కూటమి నాయకులు, మహిళలు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి

**కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**న్యామద్దల - చిన్నప్పేట రహదారిని పరిశీలించిన ఎమ్మెల్యే సునీత**

**గతంలో ఎప్పుడూ లేని విధంగా రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఎమ్మెల్యే**



చెన్నె కొత్తపల్లి(మేజర్ న్యూస్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి.. ప్రయాణీకులకు, గ్రామస్థులకు ఇబ్బందులు తొలగించాలని కాంట్రాక్టర్లను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల నుంచి వయా చిన్నప్పేట మీదుగా హరియాన్ చెరువు వరకు జరుగుతున్న రోడ్డు పనులను ఆమె మండల నాయకులు, మహిళలు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. చిన్నప్పేట గ్రామంలో స్థానికులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత రోడ్డు పనులను పరిశీలించారు. 2కోట్ల 94లక్షల రూపాయల నిధులతో 3.7 కిలోమీటర్ల తారురోడ్డు, సీ.సీరోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పనులు ఎంత మేర జరిగాయన్నది ఆరా తీశారు. ప్రస్తుతం 3కిలోమీటర్ల మేర తారు రోడ్డు పనులు పూర్తి చేసినట్టు కాంట్రాక్టర్లు, అధికారులు తెలిపారు. ఇంకా 6వందల మీటర్లు సీసీ రోడ్డు, వంద మీటర్ల బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా జరగాలన్నారు. ఈ పనులు పూర్తైతే ప్రస్తుతం ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఉండవన్నారు. ఒక కోటి 41 లక్షలతో నాగసముద్రం గ్రామంలోకి బి.టి రోడ్డు, 7గ్రామ పంచాయతీలలోని, 10గ్రామాలలో 3.60కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్టు చెప్పారు. బసంపల్లి, చందమూరు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఇంకా ఎక్కడెక్కడ రోడ్లు వేయాలన్నది గుర్తిసు న్నామని.. రానున్న రోజుల్లో ఎక్కడా రోడ్డు సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఇంకనూ వేయవలసిన రోడ్లను గుర్తించడం జరిగింది. వాటికి కూడా త్వరలోనే నిధులు మంజూరు చేయించి పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

# తుఫాన్‌కు ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి..

**తహసీల్దార్ , ఎంపీడీవో ,ఎస్సై**



రామగిరి మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం రామగిరి మండల కేంద్రంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో రవికుమార్ ఎంపీడీవో గంగావతి ఎస్సై సుధాకర్ యాదవ్ అధ్యక్షతన తహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంతా తుఫాన్ కారణంగా రాబోవు నాలుగు రోజుల్లో భారీ ఈదురు గాలులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల స్థాయి అధికారులు అందరూ కలిసి తుఫాన్ కు సంబంధించిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాల్సిందిగా తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు. తహసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మట్టి మిద్దె ఇళ్లలో ఎవరు నివాసం చేయరాదు నిద్రించరాదని, పేర్కొన్నారు. ఎంపీడీవో గంగావతి మాట్లాడుతూ ఈదురు గాలులకు చెట్లు పడిపోవడం కరెంటు తీగలు జారిపోవడం జరుగుతుంది కావున ప్రజలు చెట్ల కింద కరెంటు స్తంభాల కింద ఉండకూడదని తెలిపారు. అలాగే డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న కుటుంబ సభ్యుల పట్ల ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని అని తెలియజేశారు. ఎస్సై సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అసాధారణ పరిస్థితి ఉన్న తహసిల్దార్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నెంబర్లకు సమాచారం అందించగలరని సంబంధిత మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి పరిస్థితులకు తక్షణమే స్పందించవలెనని ఫోన్లు స్విచ్ ఆఫ్ చేయకుండా చూడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక శోభ!!!

**- మహదేవునికి జ్యోతులు వెలిగించి మంగళ నీరాజనాలు..**

**- దీప కాంతులతో ఆలయ ప్రాంగణం...!**

**- శివనామ స్మరణతో స్వామివారిని దర్శించుకున్న భక్తులు**

తాడిపత్రి, మేజర్ న్యూస్:తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన పురాతన క్షేత్రమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక శోభ సంతరించుకుంది.కార్తీక ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మొదటి కార్తీక సోమవారం పురస్కరించుకొని తెల్లవారుజాము నుంచి బుగ్గ రామలింగేశ్వరుడికి అర్చకులు పంచామృత అభిషేకాలు, సుగంధ ద్రవ్యాలులతో, 11 రకాల పండ్ల రసాలతో, క్షీరాభిషేకాలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు.అనంతరం శివపార్వతులను ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. మహిళలు దీప ప్రమిదల్లో జ్యోతులు వెలిగించి మహదేవునికి మంగళ నీరాజనాలు అందించారు. ఆలయ ప్రాంగణం దీప కాంతులతో శోభలు వెదజల్లాయి.శివపార్వతులను దర్శించుకోవడానికి భక్తులు తెల్లవారుజాము నుంచి పెద్ద ఎత్తున బారులు తీరారు.





దేవాలయ ప్రాంగణం ప్రత్యేక పుష్పలంకరణ, దీప కాంతులతో భక్తులకు కనువిందు చేసింది.అలాగే సాయంత్రం స్వామివారికి సహస్ర లింగార్చన జరి పారు. మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వ ర్యంలో స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ చంద్రమో హన్ తెలిపారు. అలాగే భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భక్తుల భద్రత కోసం ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి పర్యవేక్షణలో సీఐ ఆరోహణరావు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పాపంపేట భూముల వ్యవహారంపై పరిటాల కుటుంబం పై తప్పుడు ఆరోపణలు

**-మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఎస్సీ సెల్ నాయకులు**




**రాప్తాడు మేజర్ న్యూస్** :మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అనవసరంగా పాపంపేట భూముల వ్యవహారంపై పరిటాల కుటుంబం పై ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సొంత గ్రామంలోని రైతులకి న్యాయం చేయలేని వ్యక్తి అని మండల ఎస్సీ సెల్ నాయకులు గంజి నరేష్ , వెంకటేష్ , నాగరాజుల మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు . మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఎస్సీ సెల్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గత వైయస్సార్ ప్రభుత్వంలో వారి ముగ్గురు అన్నదమ్ములు నియోజకవర్గంలో భూ దోపిడీతో కోట్లకు పడగలెత్తారని అమ్మ డైరీ పేరుతో వందల ఎకరాల భూము ఆక్రమించారని భూకబ్జాదార్ల కుటుంబం తోగృతి ప్రకాష్ రెడ్డి దేనని పరిటాల కుటుంబానికి ఇది కాదు అని స్పష్టం చేశారు సొంత గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ప్రాజెక్టు కోసం సుమారు 700 మంది రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేశారని అన్నారు ఇంకొకసారి పరిటాల కుటుంబం పై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమని అన్నారు .

## ఉత్సాహంగా క్రీడా పోటీలు..

**మండల కోఆర్డినేటర్ స్వరూప.**



**ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్** ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అథెటిక్ మీట్ నిర్వహించడం జరిగిందని మండల కోఆర్డినేటర్ స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరుగు పందెములో 100 మీటర్లు, 200 మీటర్లు, 800 మీటర్లు 1500 మీటర్లు, మూడు వేల మీటర్లు, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్క్ త్రో, జావెలిన్ లో పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. పై పోటీలలో మొదటి రెండవ ప్లేస్ వారిని, డివిజన్ సాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎంపికైన వారందరికీ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు రఘునాథరావు, ఓబులేసు, రమేష్ బాబు, నాగేంద్ర, సరళ, ప్రైవేట్ స్కూల్ పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పర్యావరణ పరిరక్షణకు పునాదులు...

**అటవీ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ...**



రామగిరి మేజర్ న్యూస్ : మొక్కలు పర్యావరణ పరిరక్షణకు పునాది వంటివి అని రామగిరి అటవీశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్తీక వన మహోత్సవాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మొక్కల ప్రాముఖ్యతను గూర్చి వివరిస్తూ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ జీవవైవిధ్య మనుగడకు వనాలు అడవులు వన్యప్రాణులు ఎంతో కీలకమని దేవతా వృక్షాలు నాటడం వలన సమస్త జీవకోటికి మొక్కలు ప్రాణవాయువుని అందిస్తాయి అని వారు తెలిపారు. ఆయుర్వేద మొక్కల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ యాదవ్ కళాశాల అధ్యాపకులు రామగిరి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాసులు, గుటూరు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రత్నమ్మ, కొండపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శిరీష పాల్గొన్నారు.

## అరుణాచలం గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సు

**- డిపో మేనేజర్ సత్యనారాయణ**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల కొరకు నవంబర్ 5వ తేదీ పౌర్ణమి సందర్భంగా అరుణాచలం, గిరి ప్రదర్శన, కాణిపాకం గోల్డెన్ టెంపుల్ దర్శనార్థం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నవంబర్ 4వ తేదీ ఉదయం 6గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రానుపోలు చార్జీలు 1400 రూపాయలు మాత్రమేనని తెలిపారు. అంతేకాకుండా భక్తాదులు ఆన్లైన్లో గాని, బస్టాండ్ రిజర్వేషన్ కౌంటర్లో గాని షీట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం కలదని తెలిపారు. “భగవంతుని సేవలో భక్తులు, భక్తుల సేవలో ఏపీఎస్ఆర్టీసీ ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9959225859 సంప్రదించవచ్చునని తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ద్విచక్రవాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచామని వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. పట్టణంలో సోమవారం రాత్రి ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో అనుమానిత వ్యక్తులను తనిఖీలు చేపట్టారు. వారి వద్దనున్న బ్యాగులను పరిశీలించారు. అనంతరం ట్రిబుల్ రైడింగ్, మైనర్లు బైకులు నడపడం, లైసెన్సు లేని వాహనాలను సీజ్ చేసి స్టేషన్కు తరలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ పట్టణంలో మైనర్లు ద్విచక్రవాహనాలు నడిపితే బైకులను సీజ్ చేస్తామన్నారు.

## జెడ్పీహెచ్ పాఠశాలలో విద్యార్థులకు పోటీలు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రం లోని జెడ్పీహెచ్ పాఠశాలలో దేశ వ్యాప్తంగా నిర్వ హించ నున్న రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకొని మాక్ అసెంబ్లీ నిర్వహణ నిమిత్రం మండల స్థాయి వ్యాసరచన,వకృత్వ,క్విజ్ పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి నరసింహ రాజు తెలియజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు,కెజిబివి విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలో హాసిని, వకృత్వ పోటీలో దీక్షిత,క్విజ్ పోటీలో భవ్య, సోదనపల్లి విద్యార్థినిలు మొదటం స్థానంలో నిలిచారని తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారం చేసేందుకే పల్లెబాట కార్యక్రమం

**లేపాక్షి మేజర్ న్యూస్ :** పురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ త్వరలో పల్లెబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు అందులో భాగంగా ఆయన వ్యక్తిగత కార్యదర్శిలు గ్రామాల్లో పర్యటించి ముందుగానే సమస్యలను తెలుసుకుని సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తున్నారు అందులో భాగంగా సోమవారం నాడు బాలయ్య వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర , మండల అధ్యక్షుడు అభిలాష్ లు బిసలమానేపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు గ్రామంలో సిమెంట్ రోడ్లు, కాలువలు గురించి ఆరా తీయడం జరిగింది ప్రభుత్వ పనితీరుపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు, అంగన్వాడీ కేంద్రం, పాఠశాలలను కూడా సందర్శించారు ప్రజలు చెప్పిన సమస్యలను వారి నమోదు చేసుకొని త్వరలో వీటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు, త్వరలోనే నందమూరి బాలయ్య



పల్లెబాట కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు , ఈ కార్యక్రమంలో బాలయ్య పిఏ బాలాజీ, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలక్క, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, నాయకుల అశ్వత్థప్ప, సంజీవ, ఆదినారాయణ, ఆదిమూర్తి, నరసన్న, రాము, చంద్రప్ప, నందీష్, నాగార్జున, రవి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**నంబులపూలకుంట మేజర్ న్యూస్ :** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల పుల్లగూరవాండ్లపల్లి నందు జ్వరాల నివారణ ముందస్తు చర్యల్లో భాగంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమ త్తం గా ఉండా లని ఆరోగ్య కార్యకర్త ఆదినారాయణ సూచించారు. ప్రజల ను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ కచ్చితంగా ప్రతీశుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని, ఫ్రైడే డ్రైడ్రై ప్రాము ఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ, తాగే నీటిని కాచి చల్లార్చి తాగాలని, ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద ఇంటి చుట్టుప్రక్కల పరిసరాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి రోజు సాయంకాలం సమయంలో వేపాకు పొగ వేసుకోవాలని, రాత్రి సమయంలో దోమతెరలు వాడాలని, దోమల వృద్ధి చందకుండా ఇంటి నందు తోటలు, కుండ లు,డ్రమ్ములు వారానికి ఒకసారి శుభ్రంగా కడిగి ఆరబెట్టి, నీటిని పట్టుకోవాలని ఆ విధంగా చేయడం వలన లార్వాలను నిర్మూలించుకోవాల న్నారు. ఇంటి చుట్టు పక్కల ఇంటి బయట ఇంటిపైన,పాత టైర్లు,పనికిరాని వస్తువులు కొబ్బరి చిప్పలు, ఫ్లవర్ వాజులు, కూలర్లు, ఫ్రిడ్జ్ ట్రేలు,ఇలాంటి వాటిలో లార్వా ఎక్కువగా వృద్ధి చెంది వాటి వలన డెంగ్యూ,మలేరియా,లాంటి విషజ్వరాలు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దోమలను నియంత్రించు కోవాలని, లార్వాలను నిర్మూ లించుకోవాలని తెలియజేయడం జరిగింది. మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

**పరిగి మేజర్ న్యూస్:** మండలంలోని కోడిగేనాహళ్లి గ్రామానికి చెందిన ముత్యాలప్ప (58)అనే వ్యక్తి అనారోగ్య సమస్యలు భరించలేక సోమవారంతెల్లవారుజామున ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఎస్సై రంగడు యాదవ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు కడుపు నొప్పితో బాధపడుతూఎవరూ లేని సమయంలో ఇంటిదగ్గర ఆత్మహత్య చేసుకున్నాడు భార్యనాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పిఆర్‌జిఎస్‌లో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** కదిరి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కు కదిరి పట్టణానికి చెందిన రాజేశ్వరి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు రాజేశ్వరి భర్త సుబ్రమణ్యం పట్టణంలోని చౌక్ బజార్ నందు బంగారు ఆభరణాల తయారీ పని చేస్తున్నట్లు పేర్కొంది. అయితే తమ షాపు ఎదురుగా ఉన్న గోవర్ధన్ స్వతహాగా బంగారు దుకాణం నిర్వహించేవాడు అన్నారు నాలుగు నెలల క్రితం గోవర్ధన్ తన భర్త లేని సమయంలో తన వద్దకు వచ్చి మీ భర్త చెప్పారు 30 గ్రాముల బంగారం చైన్ ఇవ్వాలని చెప్పడం తో తానుఇచ్చినట్లు పేర్కొంది. ఇంతకుముందు తమ వద్ద లక్ష రూపాయలు నగదు తీసుకున్నాడని, అప్పటి నుంచి అతను కనిపించలేదని దుకాణం కూడా తెరవలేదన్నారు. ఫోన్ ద్వారా సంప్రదిస్తే మీ డబ్బులు ఇస్తాను బంగారం కూడా విష్ చేస్తా అని చెప్పి పేర్కొన్నాడని తెలిపింది. ఇటీవల గోవర్ధన్ కదిరికి వచ్చిన సమయంలో డబ్బు ,బంగారం ఇవ్వాలని కోరితే డబ్బులు లేవు, బంగారం లేదు ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి మాట్లాడడం తో పాటు అప్పటి నుంచి కనిపించలేదని తమకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. బాధిత మహిళ నుంచి జిల్లా ఎస్పీ ఫిర్యాదు స్వీకరించి న్యాయం చేస్తామన్నారు.

## మాజీ జడ్పీ చైర్మన్ రెడ్డప్ప రెడ్డి కన్ను మూత



**తనకల్లు, మేజర్ న్యూస్:** తనకల్లు మండల పరిధిలోని పరాకు వాండ్లపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉమ్మడి అనంతపురం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దేశాయి రెడ్డప్ప రెడ్డి (87) సోమవారం అనారోగ్యంతో కన్నుమూశారు. రెడ్డప్ప రెడ్డి రాజకీయ జీవితంలో సమితి అధ్యక్షుడు, సర్పంచ్‌గా పనిచేసి, 1981లో జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్య తలు నిర్వర్తించారు. 1985లో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవిచూశారు. అనంతరం 1991లో ఎడిసిసి బ్యాంక్ అధ్య క్షుడిగా కూడా సేవలం దించారు. ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసిన ఆయన, నిబద్ధత కల నాయ కుడిగా ప్రాంతీయ ప్రజల్లో విశేష గౌర వాన్ని సంపాదించారు. ఆయన మృతిపట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అభి మానులు సంతాపం వ్యక్తం చేశారు. నేడు పరాకువాండ్లపల్లి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధు వులు తెలిపారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో కార్తీక నక్షత్ర దీపోత్సవం పూజ కార్యక్రమ నిర్వహణ..



**మడకశిర రూరల్ న్యూస్:**సత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలో వెలసిన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం మరియు మహిళా సంఘం వారిచే సోమవారం ఏకాదశ రుద్రాభిషేక కార్తీక నక్షత్ర దీపోత్సవ పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ పూజా కార్యక్రమానికి భక్తాదులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి నక్షత్ర దీపోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఫల పుష్ప తీర్థప్రసాదాలు స్వీకరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగినది.

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని చినగానిపల్లి పంచాయతీ ఆకలివారిపల్లె కి చెందిన 20 కుటుంబాలు వారు వైసీపీ వీడి టీడీపి మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పది సంవత్సరాలుగా ఉన్నామని, వైయస్సార్ పార్టీలో గుర్తింపు లేకపోవడం వల్ల ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఎన్ని ఇబ్బందులు పడినట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలలో తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు పథకం, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్, రైతు భరోసా, ఒంటరి మహిళలకు, వికలాంగులకు పెద్ద ఎత్తున పింఛన్లు ఆకర్షితులై, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను నచ్చి పార్టీలో చేరడం జరిగిందన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పేదల పాలిట పెన్నిధి పుట్టపర్తి నియోజకవర్గం ప్రజల ఆశాజ్యో తి ప్రజల కళ్ళల్లో వెలుగు నింపిన డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గత 30 సంవత్సరాల నుంచి ఆకులవారి పల్లి ప్రజలకు చేసిన సేవలను గుర్తించి పార్టీ సిద్ధాంతాలు గుర్తించి ఎవరి ప్రమేయం లేకుండా స్వచ్ఛం దంగా తెలుగుదేశం పార్టీలోకి పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి సమక్షంలో చేరామ న్నారు. హనుమంత రెడ్డి, ఎం. హనుమంత రెడ్డి, డి భాస్కర్, జయరాం, ఎం. రామలింగారెడ్డి, ఎం భాస్కర్ రెడ్డి, జి. అది,ఎం.రామచంద్ర, జయరాం రెడ్డి, వి శివ, రామచంద్ర, రామ య్య, రాజశేఖర్ రెడ్డి, పి. సుధాకర్ రెడ్డి చేరారు. వారందరికీ ఎమ్మెల్యే కండువాలు వేసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కరాటే బెల్ట్ పరీక్షల్లో హిందూపురం విద్యార్థుల ప్రతిభ



**హిందూపురం మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలోని బాల యేసు కళాశాల ఆవరణలో ఈనెల 26వ తేదీ "ఇండియన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ ఉత్తీర్ణత పరీక్షల్లో సుమారు 50 మందికి పైగా విద్యార్థులు పాల్గొని వివిధ స్థాయి బెల్ట్‌లు సాధించారు. ఈ పరీక్షల్లో విద్యార్థులు ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, పర్పుల్ మరియు బ్లాక్ బెల్ట్‌లను పొందగా, గ్రాండ్ మాస్టర్ ఏ. రామచంద్ర ప్రత్యేక శిక్షణతో విజయం సాధించిన సాయి కుమార్, వన్నూరు స్వామి అనే విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి సీనియర్ మాస్టర్లు శ్రీనివాసమూర్తి, వేణు, ప్రజ్వల్, హర్షవర్ధన్, రాధాకృష్ణ, జ్యోతి, ప్రసాద్, సలోనికుమారి హాజరై విజయవంతమైన విద్యార్థులకు బెల్ట్‌లు, సర్టిఫికెట్‌లు అందజేశారు. ముఖ్య అతిథులుగా బాల యేసు విద్యాసంస్థల కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యు. బలరామిరెడ్డి, బాల యేసు హై స్కూల్ టీచర్ షేక్ హర్షియా పాల్గొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఈ విజయోత్సవంలో ఆనందాన్ని పంచుకున్నారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని స్వచ్ఛభారత్ కార్మికుల వినతి



**ఓబులదేవరచెరువు , మేజర్ న్యూస్ :** మండలంలో సున్నం పల్లి పంచాయతీ తో పాటు అన్ని పంచా తీల్లో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న 12 నెలలు పైగా జీతాలు మంజూరు చేయాలని సోమవారం ఎంపీడీవో శివ ప్రసాద్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అలాగే వారి జీవన ఉపాధి కష్టంగా ఉన్నాదని ప్రభుత్వం పెండింగ్లో ఉన్న వేతనాలు సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమణ సిపిఎం కుళ్లాయప్ప రైతు సంఘం నాయకులు రామిరెడ్డి, కార్మికులు రమేష్, రమణప్ప పాల్గొన్నారు.

## "మొంథా తుఫాన్" పట్ల అప్రమత్తంగా ఉండాలి ... మండల ప్రత్యేక అధికారి



**కదిరి, మేజర్ న్యూస్:** దూసుకొస్తున్న "మొంథా తుఫాన్" పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని మండల అధికారులకు మండల ప్రత్యేక అధికారి, జాయింట్ డైరెక్టర్ (అగ్రికల్చర్) రాము నాయక్ సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపిడిఓ, తహశీల్దార్ తో తుఫాను పట్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ "తుఫాన్" ప్రభావం అధికంగా ఉందని, అందరూ మండల స్థాయి అధికారులు హెడ్ క్వార్టర్స్ నందు అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కడైనా తుఫాన్ చేత ఇల్లు కూలి పోయిన, వారికి పునరావాసం కల్పించాలని, రోడ్డుపై లేదా ఎక్కడైనా చెట్లు కూలి పోయిన వెంటనే వాటిని తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. శానిటేషన్ సామాగ్రి, సిబ్బందిని అందుబాటులో ఉంచుకొని, తుఫాన్ ప్రభావం వలన ఎటువంటి అవాంతరాలు జరగకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా తుఫాన్ కంట్రోల్ రూమ్ నందు ఉన్న సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ కె. పోలప్ప , తహశీల్దార్, మురళీ కృష్ణ, ఇబ్బంది పాల్గొన్నారు.

## శివ కేశవుల విగ్రహ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం



**గాండ్లపెంట,మేజర్ న్యూస్:** మండలంలోని చిన్న మిట్ట వద్ద నిర్మాణం అవుతున్న టువంటి శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో సోమవారం శివకేశవుల విగ్రహం ఏర్పాటుపై భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాల యాజమాన్యం మల్లిఖార్జున, మహేష్ ల సహకారం తో 22.02 అడుగుల శివకేశవుల విగ్రహం నిర్మాణం కొరకు దాదాపు రూ.3 లక్షల వ్యయంతో నిర్మాణం చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అనంతలో దారుణం!!

అమాయక చిన్నారిపై పాశవిక హత్య.
"పాప నవ్వు మౌనమైంది"
నాలుగేళ్ల పసిబిడ్డను కసి కోసం గొంతు నులిమి సంచిలో కుక్కిన క్రూరుడు
"నిన్న ఆడిన బాబు... నేడు సంచిలో శివమయ్యాడు!!
భార్య వెళ్లిపోయిందని కసితో పక్కింటి చిన్నారిపై పాశవిక హత్య , అనంతలో విషాదం!!
"మానవత్వం చచ్చిన రాత్రి%"
అరుణోదయ కాలనీని కన్నీళ్లలో ముంచేసిన దారుణం, నాలుగేళ్ల బాబు ప్రాణం తీసిన కసి!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.**
**నిన్న మమతల ముత్యమై నవ్విన పాపా,**
**ఈ రోజు మౌనమై మట్టిలో కలిసిపోయావా!**
**నిన్న నీ చేతి బొమ్మలతో ఆడిన గాలి,**
**ఈ రోజు నీ ఊపిరిని తాకి ఏడుస్తోంది.**
**పాపపు కళ్లలో సూర్యుడు వెలిగేవాడు,**

**నేడు ఆ వెలుగుకి మబ్బులే దుప్పటయ్యాయి.**
**మానవత్వం ఎక్కడ పోయిందో ఎవరికి తెలుసు?**



**కసి కోసం ప్రాణం తీర్చిన హృదయం ఎంత రాయిగా మారిందో!**

**నీ నవ్వు ఇప్పుడు ఒక స్మృతి మాత్రమే,**
**నీ నిద్రలో తల్లి కన్నీరు జల్లే దారుణం.**
**మనసుల లోపల మృగాల పెరుగుదల ఆగాలి,**
**పాపల ప్రాణాలపై కసి చూపే జంతువులపై సమాజం మేల్కొనాలి.**

అనంతపురం ప్రజల మనసును కలచివేసిన ఓ దారుణ ఘటన చోటుచేసుకుంది. కేవలం నాలుగేళ్ల పసిబిడ్డను గొంతు నులిమి సంచిలో కుక్కి దోబీ ఘాట్ వద్ద పడేసిన సంఘటనతో నగరమంతా షాక్‌కు గురైంది. వివరాల్లోకి వెళితే, అనంతపురం నగరంలోని అరుణోదయ కాలనీలో నివాసముంటున్న హరి,నాగవేణి దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇద్దరు పిల్లలు కడపలో బంధువుల వద్ద ఉంటుండగా, ఒక చిన్నారి బాబు మాత్రమే వీరితో కలిసి ఉన్నాడు.
వీరింటి పక్కనే నివసిస్తున్న పెన్నయ్య,సావిత్రి దంపతులతో కుటుంబసంబంధం ఏర్పడింది. నాగవేణి, సావిత్రి ఇద్దరూ స్నేహితులుగా మెలిగేవారు. అయితే, కొంతకాలంగా ఇరువురి మధ్య అపార్థాలు తలెత్తగా, పెన్నయ్య భార్య సావిత్రి ఇంటి నుంచి వెళ్లిపోయింది.దాంతో, తన భార్య వెళ్లిపోవడానికి కారణం నాగవేణి అని భావించి, పెన్నయ్య ఆ కుటుంబంపై కసి పెంచుకున్నాడు.
ఆ కసే నాలుగేళ్ల పసివాడి, ప్రాణం తీసింది.రెండు రోజుల క్రితం అర్ధరాత్రి హరి,నాగవేణి దంపతులు హాస్పిటల్‌కి వెళ్లి తిరిగి ఇంటికి చేరుకున్నాక, బస్టాండ్ వద్ద టిఫిన్ తెచ్చేందుకు బయటకు వెళ్లారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న చిన్నారి అకస్మాత్తుగా కనిపించలేదు.రాత్రంతా వెతికినా ఫలితం లేకపోవడంతో మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.తర్వాత రోజు ఉదయం ధోబీ ఘాట్ వద్ద సంచిలో చిన్నారి బాబు మృతదేహం కనిపించింది. పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు.మూడో పట్టణ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలు పరిశీలించి, నిందితుడు పెన్నయ్యను అదుపులోకి తీసుకున్నారు.
ప్రమాదకరమైన ఈ ఘటనకు కుటుంబ విభేదాలే కారణమని పోలీసులు భావిస్తున్నారు.చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ఆసుపత్రి కి తరలించారు.పూర్తిస్థాయిలో విచారణ జరుగుతోందని పోలీసులు తెలిపారు.

**ప్రతి కుటుంబానికి హెచ్చరిక!!**

ఇలాంటి ఘటనలు సమాజంలో మానవత్వం ఎంత తగ్గిపోయిందో చూపుతున్నాయి.కుటుంబ విభేదాలు, కసి, అసూయలు, ఇవి ఒక పసిపాప ప్రాణాన్ని బలిగొన్నాయి.పోలీసులు ఇలాంటి ఘటనలకు గట్టి చర్యలు తీసుకోవడమే కాక,ప్రజలు కూడా సమాజ క్షేమం కోసం మానవత్వపు విలువలను గుర్తుంచుకోవాలి.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ప్రారంభం

**పూజా కార్యక్రమంతో విభాగాన్ని ప్రారంభించిన అధికారులు**
**శుభాకాంక్షలు తెలిపిన పలు విభాగాల వైద్యులు సిబ్బంది**



**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నూతనంగా హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి 4 పీజీ సీట్లు మంజూరైన నేపథ్యంలో ప్రత్యేక విభాగాన్ని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విభాగం లో ఉన్న వసతుల గురించి నెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాల హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కళారాణి విభాగాన్ని నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస శౌరి, గైనిక్ విభాగం హెచ్ ఓ డి ప్రొఫెసర్ డాక్టర్ సుచిత్ర చేతుల మీదుగా నూతన విభాగానికి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిధిలో ప్రత్యేకంగా హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి పీజీ సీట్లు మంజూరు అవ్వడంతో ప్రత్యేక విభాగం ద్వారా కార్యక్రమాలను కొనసాగించేందుకు నూతనంగా విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలియజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంతో పాటుగా పీడియాట్రిక్ విభాగానికి సంబంధించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న వసతులపై పర్యవేక్షణ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఏడి డాక్టర్ సౌజన్య కుమార్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ ఆవుల హరిప్రసాద్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ తైక్వాండో పోటీలకు అనంత క్రీడాకారుడు..

**అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** అనంతపురం పట్టణానికి చెందిన వి.కుశ్వంత్ రెడ్డి ఈనెల 23,24 ,25 తేదీలలో విజయ నగరంలో జరిగిన 8వ క్యాడట్ అంతర్ జిల్లాల తైక్వాండో పోటీలలో (రాష్ట్ర స్థాయి) కొరిగి విభాగం – 61కెజీలల్లో పోటీపడి బంగారు పతకం సాధించడం జరిగింది. నవంబర్ 21,22,23 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలో జరుగు జాతీయ స్థాయి పోటీలకు మన రాష్ట్రం నుంచి కుశ్వంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించడం జరుగుతుందని జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గురుస్వామి తెలిపారు. అలాగే క్యాడెట్ బాలికల విభాగంలో ఎమ్. సుగ్ర ఫాతిమా –32 లో రజత పతకం, ఎస్.హేమశ్రీ–41, వై.ప్రణవి శ్రీ సాయి – 35 లో కాంశ్య పతకాలు సాధించి ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయికి ఎంపిక అయిన కుశ్వంత్ రెడ్డిని, మిగతా పతక విజేతలను అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తన నివాసంలో పతకం మెడలో వేసి అభినం దించారు. శిక్షకులు మనీంద్ర, వెంకటేశులును కూడా ఎమ్ఎల్ఏ అభినందించడం జరిగింది. జాతీయ స్థాయిలో కూడా పతకం సాధించి రాష్ట్రానికి, జిల్లాకు, గురువులకు, తల్లి,దండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన అన్నారు.

## వైద్య విద్యను ప్రైవేట్ పరం కానివ్వం

**- సంతకాలతో అన్ని వర్గాలను సంఘటితం చేస్తాము**
**- వైకాపా మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైఫుల్లా**



**అనంతపురం, మేజర్ న్యూస్:** వైద్య విద్యను ప్రైవేటుపరం కానివ్వకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలతో సంఘటితం చేస్తామని వైకాపా మైనార్టీ విభాగం అధ్యక్షుడు, కార్పొరేటర్ మొఘల్ సైఫుల్లా బేగ్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం వైస్సార్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి పిలుపుమేరకు 29వ డివిజన్ లో" కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఈ సంతకాల సేకరణకు ఆ డివిజన్ ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందనీ అందులో ఇది ఒకటి అన్నారు. వైఎస్ జగన్ హయాంలో ప్రజలకు మేలు చేయాలన్న లక్ష్యంతో మెరుగైన వైద్యంతో పాటు వైద్య విద్యను పేదలకు చేరువ చేయాలనే ముందుకెళ్లారన్నారు. వైఎస్ జగన్ పాలనలో రూ.8 వేల కోట్లతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని. అందులో భాగంగానే రూ.3 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అయితే ప్రస్తుత కుటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణను ప్రజా ఉద్యమంగా ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నగర ప్రధాన కార్యదర్శి షేక్ జావీద్ , ఖాదర్ బాషా , హుస్సేన్ పీరా , సనావుల్లా , సయీద్ జావీద్ , ఆదినారాయణ రెడ్డి , నిజాం తదితరులు పాల్గొన్నారు .



## తుఫాన్ నేపథ్యంలో జిల్లా ప్రజలకు సహాయ చర్యలను చేపట్టాలి..

**జిల్లా కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్ 8500292992, రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నాం.-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**అనంతపురము కలెక్టరేట్ మేజర్ న్యూస్:** మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని, ఎప్పటికప్పుడు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ, వాతావరణ శాఖ వారి హెచ్చరికలు, సూచనల మేరకు ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతోందని, మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో కురిసే వర్షాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సహాయ చర్యల కొరకు జిల్లా కేంద్రంలో, రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామని అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ రెవెన్యూ భవన్ నందు జిల్లా అధికారులతో మొంథా తుఫాను సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. జిల్లాపై సదరు తుఫాను తీవ్ర ప్రభావం లేనప్పటికీ, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. ఆ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్: 8500292992 కి కాల్ చేసి సహాయం పొందవచ్చని అన్నారు. అలాగే ఆయా మండలాల తహసీల్దార్ ల కార్యాలయంలో, ఆర్డీఓ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వర్షాల వేళ




ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో పలు చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండరాదని సూచించారు. సురక్షితమైన భవనాల్లో ప్రతి ఒక్కరూ ఆశ్రయం పొందాలని అన్నారు. అలాగే తుఫాను కారణంగా భారీ వర్షాల ప్రభావం వలన దెబ్బ తిన్న జిల్లాలకు అవసరం మేరకు ఉన్నత స్థాయి ఆదేశాల మేరకు జిల్లాలోని పలు శాఖల అధికారులు సిబ్బంది జిల్లా పంచాయతీ శాఖ, ఏపీఎస్పీడీసీఎల్ తదితర శాఖలు సహాయక చర్యలకు హాజరయ్యేందుకు సన్నద్ధంగా ఉండాలి అని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున, రామ్మోహన్, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**- హరీష్ బాబు**

శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ప్రజల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజకీయ భేదాభిప్రాయాలు లెక్కచేయకుండా, ప్రతి ఒక్కరికీ సహాయం చేయడమే తన ధ్యేయమని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ మరోసారి చాటిచెప్పారు. ధర్మవరానికి చెందిన వైయస్సార్సీపి పార్టీ కార్యకర్త వైయస్సార్సీపీ పార్టీ కార్యకర్త చందమూరు నరేంద్ర రెడ్డి గారి భార్య చందమూరు హరిత ఇటీవల ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కు దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తు మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి కార్యాలయం ద్వారా పంపించబడింది. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ప్రత్యేక ఆదేశాల మేరకు ఆ దరఖాస్తు పరిశీలించి ?1.57 /- లక్షల రూపాయల, సీఎంఆర్ఎఫ్ సాయం మంజూరు చేయబడింది. సోమవారం మంత్రి గారి ఆదేశాల ప్రకారం, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా ఆ వైయస్సార్సీపి కార్యకర్త ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... ఆరోగ్య సమస్యలు, జీవన పరిస్థితులు ఎవరి పార్టీని చూసి రావు. పార్టీలు ముఖ్యం కాదు, మనిషి ఆరోగ్యం ముఖ్యం అని మా మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎల్లప్పుడూ చెబుతుంటారు. ఆయన దృష్టిలో పార్టీలు కాదు,



మనిషే ప్రధానమైనవాడు. నా నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి సమస్యను ముందుండి పరిష్కరించడమే మా ఎజెండా అని మంత్రి సత్య కుమార్ స్పష్టంగా చెప్పారు, అని హరీష్ బాబు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాష్ట్ర స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ వంటి సదుపాయాలు ఎవరి పార్టీ కార్యకర్తైనా సమానంగా అందించాలనే దృక్పథంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతుకుంట రాజు, శ్రీనివాసులు, కొంక నాగర్జున, పెద్దకోట్ల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర ఇండోర్ స్టేడియంలో మండల స్థాయి క్రీడా పోటీలు

రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండల కేంద్రంలోని పరిటాల రవీంద్ర ఇండోర్ స్టేడియం నందు స్కూల్ గేమ్స్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగినది.ఈ పోటీలకు ముఖ్య అతిథిగా రామగిరి మండల విద్యాశాఖ అధికారి వన్ శ్రీ వెంకటేశ్వర ప్రసాదు మరియు ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మహాలక్ష్మి పాల్గొని క్రీడల్లో ప్రారంభించడం జరిగినది. ఈ క్రీడల్లో మండలంలోని 9 ఉన్నత పాఠశాల నుంచి దాదాపు 250 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగినది. ఈ క్రీడలు మంచి ప్రతిభ కనబరిచిన వారిని డివిజనల్ స్థాయికి ఎంపిక చేయడం జరిగినది. ఈ పోటీల లో వ్యాయామ ఉపాధ్యాయులు చిత్ర, ఓబులేసు, విజయలక్ష్మి, అమీన్, సురేష్, వారాది , నాగార్జున, నరేష్, చంద్రకళ పాల్గొని క్రీడలను విజయవంతం చేయడం జరిగినది. అండర్-14 100 మీటర్స్ రన్నింగ్ లో మహేందర్ నాయక్ ఫస్ట్ ప్లేస్, చరణ్ సెకండ్ ప్లేస్ లో నిలిచారు. అలాగే అండర్ - 17 లో శశిధర్ సెకండ్ ప్లేస్, అమ్మాయిలలో పావని ఫస్ట్ ప్లేస్, సెకండ్ ప్లేస్ అండర్- 17 కబడ్డీ



పోటీలలో అలేఖ్య ఫస్ట్ ప్లేస్, వందన సెకండ్ ప్లేస్ లో నిలిచారు. కుంటిమద్ది పాఠశాల, ఎం జె పి పేరూరు విన్నర్స్ రావడం జరిగింది. సీనియర్ కమిటీ నందు ఎంజేపి పేరూరు విన్నర్స్ గాను, రనర్స్ గా జడ్పీహెచ్ఎస్ కుంటిమద్ది పాఠశాల రనర్స్ గా నిలవడం జరిగినది .హై జంప్ బాలికలు అండర్ - 14 దీక్షిత ఫస్ట్ ప్లేస్, సెకండ్ ప్లేస్ జడ్పీహెచ్ఎస్ పోలేపల్లి, బాయ్స్ లాంగ్ జంప్ అండర్- 17 ఎం జె పి పేరూరు ఫస్ట్ ప్లేస్ లో నిలవడం జరిగినది.

### శ్రీ ఆంజనేయ స్వామి

## విగ్రహా ప్రతిష్టాపన

**- పాల్గొన్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి**



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ :-** మండల పరిధిలో ని నాగిరెడ్డిపల్లి గ్రామము లో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహా ప్రతిష్టపన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు మరియు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి వారి సతీమణి అనంతపురం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ కాపు భారతి పాల్గొన్నారు..



## దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతి

**మాజీ మంత్రి రఘువిరారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నివాళి**



తనకల్లు, మేజర్ న్యూస్ :ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతికి వైఎస్ఆర్కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షు లు అనంత వెంకట రామిరెడ్డి సంతాపం తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం పరాకు వాండ్లపల్లెలో సోమవారం ఆయన కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న అనంత వెంకట రామిరెడ్డి పరాకు వాండ్లపల్లెలోని వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కడపల మోహన్రెడ్డి, అత్తార్ చాంద్బాషా, కదిరి మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్రెడ్డి తదితరులు కూడా నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు అనంత వెంకటరామిరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రెడ్డప్ప రెడ్డి సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీకి సేవలందించారని, జడ్పీ చైర్మన్ గా, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్గా విశేష కృషి చేశారని ఆయన గుర్తుచేశారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధి, కదిరి ప్రాంత అభ్యున్నతికి చెరగని ముద్ర వేశారని తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండేవారని, నైతిక విలువలతో రాజకీయాలు నిర్వహించారని పేర్కొన్నారు. అనేక రాజకీయ నాయకులకు మార్గదర్శకుడిగా నిలిచిన రెడ్డప్ప రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని అనంత వెంకటరామిరెడ్డి ప్రార్థించారు.

## పరిటాల కుటుంబం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోము...

**తెలుగు యువత అధ్యక్షుడు గంతి మర్రి బ్రహ్మ**



రామగిరి మేజర్ న్యూస్ : పరిటాల కుటుంబం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ సహించబోము అని రామగిరి తెలుగు యువత అధ్యక్షుడు గంతి మర్రి బ్రహ్మ తెలిపారు. సోమవారం రామగిరి మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా పాపంపేట భూ వివాదం పై మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి పరిటాల కుటుంబం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఈ వాక్యాలను ఖండిస్తూ వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పరిటాల కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని అలాంటి కుటుంబం మీద విమర్శలు చేయడం తగదని, ఈ సందర్భంగా వారు తెలిపారు. పరిటాల కుటుంబానికి ప్రజల అండ ఎప్పుడు ఉంటుందని ఇలాంటి ఎన్ని విమర్శలు చేసినా పరిటాల కుటుంబ గౌరవాన్ని ఏమాత్రం తగ్గించలేవని ఇది అనుచిత వ్యాఖ్యలు చేసేవాళు గ్రహించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఇకనైనా పరిటాల కుటుంబం పై బురదజల్లే ప్రయత్నాన్ని మానుకోవాలని అది వృధా ప్రయాస అని, ఇంకొక్కసారి పరిటాల కుటుంబం గురించి గానీ, పరిటాల శ్రీరామ్ గురించి గానీ విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని తెలుగు యువత అధ్యక్షుడు గంతి మర్రి బ్రహ్మ స్పష్టం చేశారు.

## వై పి పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా గుజ్జల సురేష్ నియామకం



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ఎరుకల ప్రజా పోరాట సమితి (వైపీపీఎస్)రాష్ట్ర అధ్యక్షుడిగా గుజ్జల సురేష్ నియమితులయ్యారు. వై పి పి ఎస్ కార్యకర్తల సమావేశంలో నూతన కమిటీ మీటింగ్ చేసినట్లు రాష్ట్ర కమిటీ పేర్కొంది. నూతన రాష్ట్ర అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ ఎరుకల జాతి హక్కుల కొరకు శక్తి వంచన లేకుండా, రాజీలేని పోరాటాలు చేస్తానని తెలిపారు. నామీద నమ్మకం ఉంచి నా ఎన్నిక కు సహకరించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుజ్జల ముత్యాలమ్మ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిజిలి గంగులప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ఆదర్స్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలోని బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలి

**రాష్ట్ర బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని బీసీలకు 33 శాతము రిజర్వేషన్ను అమలు చేయాలని రాష్ట్ర బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చింత నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు సంకారపు జయ శ్రీ స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 29న తిరుపతిలో నిర్వహించబడే ఆర్డిఓ కార్యాలయ ముందు ఒకరోజు రిలే నిరాహార దీక్షలకు తాము మద్దతు పలుకుతున్నామని, ఈ దీక్షకు రాష్ట్రంలోని బీసీలందరూ కూడా తండోపతండాలుగా వచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. తాము ఇది వరకే విజయవాడ వైజాగ్ లో మహాసభలతో పాటు దీక్షలు కూడా చేయడం జరిగిందని ఇందుకు స్పందన కూడా రావడం జరిగిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ దీక్షలు బిసి ఉద్యమాలకు నాంది పలుకుతుందని తెలిపారు. 33 శాతాన్ని బీసీలకు ప్రధానమంత్రి మోడీ ఆమోదించడం జరిగిందని, ఇంతవరకు చట్టముకు నోచుకోలేదని తెలిపారు. ఇప్పటికే అగ్రవర్ణాల కులాలు రాజకీయాల్లోకి రావడం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కావడం జరిగిందని, కానీ బీసీలు మాత్రం ఓట్లు వేసేందుకే పరిమితమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బీసీలు 70 శాతం ఉన్నారని, ఓ బి సి కూడా తెలపాలని వారు డిమాండ్ చేశారు. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని వచ్చే ఎన్నికల్లో బీసీ సత్తా చూపిస్తామని తెలిపారు. బీసీ రక్షణ చట్టం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పిస్తానని తెలిపి, ఇంతవరకు వాటిని అమలుపరచలేక పోవడం దారుణమన్నారు. కావున 29న తిరుపతిలో జరిగే నిరాహారదీక్షకు తండోప తండాలుగా బిసి సోదర, సోదరీమణులు, ఉద్యోగ సంఘాల వారు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం పార్థసారథి, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో

# స్ట్రెచ్చర్ లేక నేల మీదే రోగులు

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఘటన**

**రోగుల బాధలు పట్టని అధికార యంత్రాంగం**

**వారికి మాత్రం 40 లక్షల వ్యయంతో హైడ్రాలిక్ పార్కింగ్**

**నవ్వి పోదురు గాక మాకేమి సిగ్గు**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన ధర్మవరం పట్టణానికి చెందిన నబిరసూల్ అనే వృద్ధుడికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్ట్రెచ్చర్ లేక నేలపై పడుక్కోవాల్సిన దారుణమైన ఘటన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రధాన సర్వజన ఆసుపత్రిలో చోటు చేసుకుంది.. వైద్యం కోసం వచ్చిన సదరు వృద్ధుడికి సిటీ స్కాన్ అవసరం కావడంతో అతనిని అక్కడ చేర్చి వదిలి వెళ్లారు. సిటీ స్కాన్ తీసేందుకు సమయం పడుతున్న నేపథ్యంలో కనీస బాధ్యత లేని సంబంధిత సిబ్బంది ఏకంగా అతనిని నేలపై బెడ్ షీట్ వేసి పడుకోబెట్టిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. రాష్ట్రంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మాత్రం రాష్ట్రంలోని ప్రజలకు అత్యంత మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇలా నేలపై పడుకోవాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి కొనసాగుతోంది. ఇదే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యుల విలాసవంతమైన కార్లను పార్కింగ్ చేసుకునేందుకు ఏకంగా 40 లక్షల వ్యయంతో హైడ్రాలిక్ పార్కింగ్ ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక్కడ రోగులకు మాత్రం కనీసం వీల్ చైర్, స్ట్రెచ్చర్ కూడా దిక్కులేని పరిస్థితి నెలకొంది. అధికారుల తీరు మాత్రం ఎలా ఉందంటే నవ్విపోదురు గాక తమకేటి సిగ్గు అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రిలో జరుగుతున్న వైనం ఇక్కడి రోగుల బాధలు వారికి ఏమాత్రం పట్టడం లేదు. మౌలిక వసతుల కల్పనలో పూర్తి నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల పట్ల తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## జుంజప్ప స్వామి జాతరలో పాల్గొన్న యువ నాయకుడు ధర్మతేజ

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** రూరల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో జుంజప్ప స్వామి జాతరలో టిడిపి యువ నాయకుడు ధర్మ తేజ పాల్గొన్నారు స్వామి వారి ఊరేగింపు, ఆలయంలో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పార్టీ నాయకులతో కలిసి జుంజప్ప స్వామికి టిడిపి యువ నాయకులు ధర్మ తేజ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి ఊరేగింపు రథ వాహనాన్ని నడిపి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ పెద్దలు, గ్రామస్తులు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరుగుతాయని దారి మూశారు...

# ప్రజలు ఎలా ప్రయాణించాలి

**ఐదు సంవత్సరాలుగా ఉరవకొండకు పోవాలంటే తప్పని తిప్పలు**

**చెరువు కట్టపై ఆర్టీసీ బస్సులు మాత్రమే ప్రయాణం నిలిపివేత**

**పెద్దపెద్ద వాహనాలు స్కూలు బస్సులు యధావిధిగా ప్రయాణం**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలంలోని దయనియ స్థితిలో ఉన్న రోడ్డు ఆర్ అండ్ బి రోడ్డు ఎటు పోతుంది రాష్ట్రం ప్రభుత్వాలు మారిన ప్రజల తలరాతలు మారడం లేదా. ఎన్నో ఏళ్లుగా వర్షం వచ్చిందంటే చాలు ఈ నరకయాతన ప్రజలకు తప్పడం లేదా. ఈసారైనా ఈ కూటమ ప్రభుత్వంలో కనేకల్ మాల్యం ఆర్ అండ్ వీ రోడ్డుకు మోక్షం వచ్చేనా స్థానిక శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు చొరవతో పూర్తి అవ్వాలని ప్రజలు వేచి చూస్తున్నారు. కనేకల్ నుండి మాల్యం మీదుగా ఉరవకొండ అనంతపురం గుంతకల్లు ప్రాంతాలకు వెళ్లాలంటే ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు నదీ ప్రవాహం వల్ల మూసి వేయడంతో ఆర్టీసీ బస్సులు మాల్యం వరకే ప్రయాణం నడపడంతో, చెరువు కట్టపై ఆటోలలో ప్రజలు నరకయాతన పడుతూ ప్రయాణం కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో నాయకులు మధ్య విభేదాల వలన చెరువు కట్టపై ఆర్టీసీ బస్సులు ప్రయాణం చేయరాదని కనేకల్లు హగిరి మీదుగా వెళ్లాలని చెరువు కట్ట రోడ్డుపై ఆర్టీసీ బస్సులు ప్రయాణాన్ని నిలిపివేశారు ఆర్టీసీ అధికారులు. కానీ ఆర్టీసీ అధికారులు చెబుతున్న విషయం ఏమిటంటే హెచ్ ఎల్ సి బ్రిడ్జి శిథిలావస్థలో చేరుకుందని ప్రమాదంలో జరుగుతాయని నిలిపివేసినట్లు చెబుతున్నారు. కానీ ఇదే బ్రిడ్జిల పైన పెద్దపెద్ద టిప్పర్లు వాహనాలు స్కూలు బస్సులు రోజు ప్రయాణం కొనసాగిస్తున్న ఇవేవీ హెచ్ ఎల్ సి అధికారులు కు పట్టడం లేదు. హగిరి ప్రవహించిందంటే కనేకల్ వేదావతి మీద ఆర్టీసీ ప్రయాణము బందు. ఇలా ఎంతకాలం ప్రజలు నరకయాతన చెందాలి. ప్రజలు చెబుతున్నది ఏమిటంటే హెచ్ ఎల్ సి బ్రిడ్జి చాలా ప్రతిష్టంగా ఉందని ఇంకా 15 ఏళ్లు దీని మీద ప్రయాణం చేసిన ఏమీ కాదని కనీసం వేదావతి హగిరి మీద ప్రయాణం నిలిపినప్పుడల్లా హెచ్ ఎల్ సి బ్రిడ్జిపై ఆర్టీసీ బస్సులు తిరిగేలా అనుమతించేలా చూడాలని ఆర్టీసీ అధికారులను స్థానిక శాసనసభ్యులను ప్రజల కోరుచున్నారు. ఇదే విషయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ వివరణ కోరగా. రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు చొరవతో ఆరు కోట్లతో కనేకల్ నుండి మాల్యం కీ కాజు వే నూతన రోడ్డు నిర్మాణమునకు నిధులు మంజూరైనయని తెలిపారు త్వరలోనే ఈ పనులు ప్రారంభిస్తారని తెలిపారు.

## హగిరి ప్రాంతాల్లో ప్రమాదం జరగకుండా తెదేపా నాయకుల పరిశీలన

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** భైరవణ తిప్ప ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయడంతో సోమవారం కనేకల్ హగిరికి నీటి ప్రవాహం ముంచు కొచ్చింది హగిరి సరిహద్దుల్లో ఉన్న ప్రజలు రైతులు జాగ్రత్త వహించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు సూచించారు. కణేకల్ మండలంలోని వేదవతి హగిరిలో నీటి ప్రవాహాన్ని టీడీపీ నాయకులు సోమవారం పరిశలించారు. బీటీపీ ప్రాజెక్ట్ నుండీ వేదవతి హగిరికి నీరు విడుదల చేసిన నేపథ్యంలో అక్కడి పరిస్థితిని వారు పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే వేదవతి హగిరిలోని ఉరవకొండకు వెళ్ళు రహదారిని కూడా పరిశీలించి త్వరలోనే 6 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నూతన రహదారి కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు సహకారంతో ఇక్కడ నిర్మించే రహదారికి నిధులు మంజూరు అయినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జి ఆనంద్, చెరువు సంఘము అధ్యక్షులు బిటి రమేష్, హాస్పిటల్ కమిటీ మెంబర్ కురుబ నాగరాజు పాల్గొన్నారు.

## ఆవేశానికి లోనై జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**- చెన్నవీర శివాచార్య స్వాములు**





**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రజలు ఆవేశాలకు లోనై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని భక్తి మార్గంలో ఉన్నప్పుడే జీవితాన్ని సుగమనం చేసుకోవచ్చని చెన్న వీర శివాచార్య స్వాములు భక్తులకు ఉపదేశించారు. కనేకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు కార్తీక మాసం మొదటి సోమవారం కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాల్తూరు మఠం శ్రీ 108 ష.బ్ర.శ్రీ చెన్నవీర శివాచార్య స్వామి వారిచే దీపారాధన ప్రారంభోత్సవం మరియు ప్రవచనము గావించారు. ప్రజలు ధనం కోసం ఆస్తి కోసమో మమకారం కోసమో వివిధ పాపాలు చేస్తూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు భక్తి భావనలో ఉన్నప్పుడే పుట్టిన ఈ జన్మకు సార్థకత మనిషి విలువ తెలుస్తుంది అన్నారు. ద్వేషాలు రోషాలు పౌరుషాలు వదిలిపెట్టి సమాజంలో నలుగురుకు ఉపయోగపడుతూ మంచి మార్గంలో నడిచినప్పుడే మానవ జన్మకు అర్థం పరమార్థం చేకూరుతుంది అన్నారు. ఈ కార్తీకదీపంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాలు వెలిగించారు. చేన్న వీర శివ చార్య స్వాములను వీర శైవ లింగాయతలు సాగరంగా మేళా తాళాలతో దేవాలయంలోకి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మృత్యుంజయ స్వామి అర్చకులు వీరేష్, వినయ్, వీరేశైవ లింగాయత్ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు.

## రోడ్ల ఇరువైపుల డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి

**ఎంపీడీవో సూర్యనారాయణకు వినతి పత్రం అందజేసిన ములకనూరు రమేష్**




**కంబదూర్, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల పరిధిలోని ములక నూరు గ్రామంలో ఎస్సీ కాలనీ నందు డ్రైనేజ్ కాలువ నిర్మాణ పనులు చేపట్టాలని పౌర హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ములకనూరు డాబా రమేష్, ఉసిరిపాటి బ్రహ్మయ్య మాదిగ కమిటీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామంజి సోమవారం స్థానిక ఎంపీడీవో సూర్యనారాయణకు ఆ కాలనీ వాసులతో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఆ కాలనీలో డ్రైనేజీలు కాలువ లేనందున వర్షాకాలం లో పడిన వర్షం నీరు ఎటువైపు వెళ్లకుండా నిల్వ ఉండటంతో, దోమలకు ఆవాస ప్రాంతంగా మారడంతో ఆ కాలనీ వాసులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన ఆ అధికారికి వివరించారు. ఈ విషయమై గతం లో పలుమార్లు అర్జీ రూపంలో విన్నవించామని, గ్రామానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వచ్చిన సమయంలో కూడా గుర్తు చేశామని, అయినప్పటికీ స్పందన కరువైందని ఆయన అవేదన వెలిబుచ్చారు. ఈ విషయంలో స్పందించక పోతే, ఆ కాలనీ వాసులతో కలసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపాల్, తిమ్మ రాయుడు, సన్న, శంకర్, జిమ్మి, మధు, దిలీప్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై పోరాడుదాం

**- రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు**




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పోరాడుదామని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు పిలుపునిచ్చారు. బెళుగుప్ప మండల కేంద్రంలో సోమవారం మండల రైతుసంఘం మహాసభ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా మండలంలో యర్రగుడి, తగుపర్తి, ఆకంపల్లి, గంగవరం, కొనంపల్లి, ఆవులేన్న గ్రామాలలో రైతుల భూములను సోలార్ పేరుతో కార్పొరేట్లకు కట్టబెట్టడానికి ప్రభుత్వాలు ఆదేశాలు ఇవ్వడం రైతులకు తీవ్ర అన్యాయం చేయడమే అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీని ఎంపిక చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా బాబు, ప్రధాన కార్యదర్శి గా శ్రీనివాసులు రెడ్డి, కమిటీ సభ్యులుగా మరెన్న, వన్నూరుస్వామి, గణేష్, క్రిష్టప్ప ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి కె బీమన్న, రైతులు పాల్గొన్నారు.

## అనంతేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్: కార్తీకమాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని ఉదయం 7 గంటల నుంచి భక్తుల స్వహస్తాలతో అనంతపురం శ్రీ శివ బాలయోగి ఆశ్రమం అనంతేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం రుద్రాభిషేకం సుగంధద్రవ్యాలతో గంగాభిషేకం రజిత బిల్వార్చన గావించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూటూరు అరవింద్, ఉపాధ్యక్షులు రత్నగిరి దేవరాజ్, కార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఏఐటియుసిలో చేరిన అంబులెన్స్ డ్రైవర్లు

### కండువాలు వేసి ఆహ్వానించిన ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అంబులెన్స్ డ్రైవర్లకు సంక్షేమ చట్టం తీసుకురావాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు.అంబులెన్స్ డ్రైవర్ల సమావేశం సోమవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు నుండి ఏఐటియుసి లోకి 24 మంది అంబులెన్స్ డ్రైవర్లు చేరారు. వారికి ఏఐటియుసి కండువాలను జిల్లా ప్రధాన కార్యదర్శి కండువాలు వేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ అంబులెన్స్ డ్రైవర్లు ప్రజల ప్రాణాలు కాపాడే పనిలో నిత్యం సేవలందిస్తున్నారన్నారని,కానీ ప్రభుత్వాలు మాత్రం వారి సంక్షేమం పట్టించుకోవడం లేదన్నారు.ఇప్పటికే డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటియుసి పోరాటం చేస్తోందన్నారు,రాష్ట్ర ప్రభుత్వం అంబులెన్స్ డ్రైవర్లకు సంక్షేమ చట్టం చేయాలన్నారు,ఆర్టీఏ శాఖ వారు అంబులెన్స్ ల ఎఫ్సీలు,లైసెన్సులు ఇబ్బంది లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,యూనియన్ నాయకులు తిమ్మప్ప,సంతోష్,సాకే గోపాల్,వేణు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్య ఎంతో అవసరం

### ప్రధానోపాధ్యాయులు రామ్ కుమార్



**పామిడి, రూరల్ మేజర్ న్యూస్:** విద్యార్థులకు వృత్తి విద్య ఎంతో అవసరమని టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ కుమార్ పేర్కొన్నారు. పాఠశాలలో ఒకేషనల్ విద్యలో భాగంగా ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమో టివ్ వృత్తి కోర్సులు నేర్పించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా సోమవారం 9, 10 వ తరగతి విద్యార్థులు వాటర్ ప్లాంట్, గజరాంపల్లిలోని మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, పామిడిలో ట్రాక్టర్ గ్యారేజ్ పరిశ్రమలను సందర్శించారు. ఆయా పరిశ్రమల ప్రాముఖ్యతను నిర్వహకులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు బీ సత్యం, రామకృష్ణ, మస్తాన్ వలి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం

### కల్యం ఉన్నత పాఠశాలకు ప్రధాన రహదారిపై విద్యార్థులు నడకయాతనగా పొంచి ఉన్న ప్రమాదం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని కల్యం ఉన్నత పాఠశాల గ్రామానికి ఒక కిలోమీటర్ మేరా ఉండడంతో విద్యార్థులు తీవ్ర కష్టాలు పడుతున్నారు... వివరాలు ఇలా ఉన్నాయి... కల్యం ఉన్నత పాఠశాల బళ్ళారి-రాయదుర్గం ప్రధాన రహదారి పక్కనుండడంతో విద్యార్థులు గ్రామం నుంచి నడక యాతనగ వెళ్తుంటారు... ఈ నేపథ్యంలో రాయదుర్గం - బళ్లారి ప్రధాన రహదారి కావడంతో వందల వాహనాలు వెళ్తున్న క్రమంలో విద్యార్థులు పాఠశాలకు వెళ్లే క్రమంలో పొంచి ఉన్న ప్రమాదంగా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. గ్రామంలోని ఉన్నత పాఠశాల కు ఉండేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా ఎస్.ఎల్.సి కార్యక్రమం

### విద్యార్థి నేతృత్వ సమావేశంపై ఎంఈఓ ప్రశంస



**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** కొత్తచెరువు మండల కేంద్రంలోని నారాయణ విద్యా సంస్థలో ఎస్.ఎల్.సి(స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్) విద్యార్థుల నేతృత్వ సమావేశం కార్యక్రమం సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, తమ అభ్యాసాన్ని తామే అంచనా వేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ ఎస్.ఎల్.సి. కార్యక్రమాన్ని నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏం.ఈ.ఓ సోమశేఖర్ హాజరయ్యారు. ఆయన విద్యార్థులు తమ అభ్యాస పురోగతిని, లక్ష్యాలను, సాధించిన విజయాలను తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వివరించడాన్ని చూసి ఎంతగానో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ? విద్యార్థులు తమ చదువులో చురుకైన పాత్ర పోషించడం, తమ ప్రగతిని తామే పర్యవేక్షించడం అద్భుతమైన విషయం. ఇది వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు. ? ఈ సమావేశంలో ప్రిన్సిపల్ గురు ప్రసాద్, క్లస్టర్ ప్రిన్సిపాల్ సర్ఫరాజ్, కోఆర్డినేటర్ సుధా సంధ్య పాల్గొన్నారు. ?ప్రిన్సిపల్ గురు ప్రసాద్ మాట్లాడుతూ, ఈ తరహా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ బలాలను, బలహీనతలను తెలుసుకుని, మెరుగైన విద్యార్థులుగా ఎదగడానికి అవకాశం లభిస్తుందని తెలిపారు. ?కో-ఆర్డినేటర్ సుధ సంధ్య మాట్లాడుతూ, ఎస్.ఎల్.సి.ని విజయవంతం చేసిన విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులను, రికార్డులను మరియు అభ్యాస సామగ్రిని ప్రదర్శిస్తూ, తాము నేర్చుకున్న విధానాన్ని వివరించడం తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదికి రూ.1000 కోట్లు ఖర్చు చేస్తే అందుబాటులోకి వైద్య కళాశాలలు

### "కోటి సంతకాల సేకరణ"లో కూటమి ప్రభుత్వం పై వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతపురంలోని కలెక్టరేట్ ఎదుట వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో 'కోటి సంతకాల సేకరణ' సోమవారం నిర్వహించారు. ఈ "ప్రజా ఉద్యమం" శిబిరాన్ని ప్రారంభించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి శిబిరంలో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ఏడాదిన్నరలోనే ప్రజా వ్యతిరేకత తీవ్రంగా వచ్చిందని,చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ప్రజాప్రతినిధులు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్నారు. ఎక్కడ చూసినా భూ ఆక్రమణలు పెరిగిపోయాయన్నారు. వైఎస్ జగన్ పాలనలో రూ.8 వేల కోట్లతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, రూ.3 వేల కోట్లు ఖర్చు చేశామని, ఏడు మెడికల్ కళాశాలల పూర్తి చేసి ఐదింట్లో తరగతులు ప్రారంభించామని, మిగిలిన కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 10 మెడికల్ కళాశాలలను తన వాళ్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 10వ తేదీ నుంచి ప్రారంభమైన ప్రజా ఉద్యమంలో అన్ని వర్గాలు భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. ఏడాదికి రూ.1000 కోట్లు ఖర్చు చేసినా 10 మెడికల్ కళాశాలలు అందుబాటులోకి వస్తాయని, ప్రభుత్వ మెడలు వంచేందుకు వామపక్షాలు, ప్రజా సంఘాలు, మేధావులు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, వైసీపీ నాయకులు మహాలక్ష్మి శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మ ఇంటిని కబ్జా చేశారు న్యాయం చెయ్యండి

### జిల్లా ఎస్పీ, కలెక్టర్ వేడుకున్న బాధిత దంపతులు..



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** బతుకుతెరువు కోసం సోమాలియా దేశానికి వలస వెళ్తే అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న తమ ఇంటిని కబ్జా చేశారని.. జిల్లా ఎస్పీ తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకున్నారు. బాధిత దంపతులు హుస్సేన్, షేక్ రిజ్వానా సోమవారం పాత్రికేయుల సమావేశంలో తమ గోడు వెళ్ళబోసుకున్నారు. బతుకుతెరువు కోసం 2023లో బాధితుడు హుస్సేన్ సోమాలియా దేశానికి వెళ్ళాడు. సోమాలియా దేశంలో హైదరాబాద్ కి చెందిన దేవా రెడ్డి అనే వ్యక్తి మైనింగ్ కంపెనీలో మేనేజర్ గా ఉద్యోగంలో చేరాడు. అయితే ఈ ఏడాది నుంచే అసాంఘిక కార్యకలాపాలలో పాలుపంచుకోవాలని మైనింగ్ కంపెనీ యజమాని దేవా రెడ్డి ఒత్తిడి చేశాడు. దీంతో భయపడిన బాధితుడు హుస్సేన్ సోమాలియా దేశం నుంచి అనంతపురానికి తిరిగి వచ్చేసాడు. అనంతపురానికి తిరిగి వచ్చేయడంతో మైనింగ్ కంపెనీ యజమాని దేవా రెడ్డి బాధితులపై బెదిరింపులకు దిగాడు నగరంలోనీ హౌసింగ్ బోర్డ్ లో ఉన్న బాధితుడు ఇంటిని అనంతపురానికి చెందిన రామాంజనేయులు అనే వ్యక్తితో కబ్జా చేయించాడని, ఇంట్లో ఉన్న తన భార్యను పిల్లలను బయటకి బలవంతంగా గెంటేసి ఇంటిని కబ్జా చేశారని బాధితుడు కన్నీటి పర్యంతమయ్యాడు. తన ఇంటిని ఎవరికి అమ్మలేదని ఇప్పటివరకు ఇంటి పత్రాలు ఈసీ తన భార్య పేరు మీదే వస్తున్నాయని బాధితుడు తెలిపారు. తనకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ జగదీష్, కలెక్టర్ ఆనంద్ ను వేడుకున్నారు.

## వైసిపి సీఈసీ సభ్యులుగా నియమితులైన రంగన్నకు శుభాకాంక్షలు తెలిపిన బోనాల హరికృష్ణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా ఇటీవల సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్(సిఈసి) సభ్యులుగా అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి పార్టీ సీనియర్ నాయకులు సుగుమంచిపల్లి రంగన్నను నియమించారు. ఈ సందర్భంగా అనంతపురంలో రంగన్నను నివాసంలో వైసీపీ బీసీ సెల్ నగర కార్యదర్శి బోనాల హరికృష్ణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం మీరు చేసే కృషిలో మా వంతు అండగా ఉంటామని తెలిపారు.

## జాతీయ స్థాయి మాథ్స్ క్వాలిఫైర్ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైర్ ఇన్ మాథమాటిక్స్ లో శ్రీ చైతన్య విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 201 మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో అనంతపురం-5 ఐపిఎల్ బ్రాంచి నుండి ఎనిమిది మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అందులో ఐపీఎల్ పదవ తరగతికి చెందిన ఆరుగురు విద్యార్థులు బి ఆదిత్య కృష్ణ, జి. ప్రేమ్ కుమార్, ఎస్. ప్రణీత్, ఎస్. రుత్విక్ రెడ్డి, జి భగీరథ్ రెడ్డి ఎం. యశ్వంత్ రెడ్డి, 9 వ తరగతి ఐపీఎల్ ఐసీ నుండి ఈ. గగన్ సాయి, నితిన్ సాయి లు ఉన్నారు ఈ సందర్భంగా అనంతపురం జోన్ ఏ. జి. ఎమ్ కె.సుబ్బారెడ్డి విద్యార్థులను అభినందిస్తూ ఉపాధ్యాయల కృషి, విద్యార్థుల శ్రద్ధ చూపడం వలన ఈ ఫలితాలు సాధించారని తెలిపారు, ఈ విద్యార్థులు రీజినల్ మాథ్స్ ఒలింపిడ్ పరీక్షకు అర్హత పొందారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ నరేష్ కుమార్, జోనల్ కోఆర్డినేటర్ రాధాకృష్ణ నాయుడు, ఐపీఎల్ ఇంచార్జి శ్రీనివాస్ పట్నాయక్ ఒలంపియాడ్ ఇంచార్జి ధనుంజయ నాయుడు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.



## అల్లు అర్జున్ అభిమాన సంఘం రాష్ట్ర కార్యదర్శి గా బాబు ఎంపిక




**హిందూపురం మేజర్ న్యూస్:–** ఐ కాన్ స్టార్ అల్లు అర్జున్ అభిమాన సంఘం నూతన రాష్ట్ర కార్యదర్శిగా హిందూపురం కు చెందిన బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన అల్లు అర్జున్ అభిమాన సంఘం ఏర్పాటు కార్యక్రమంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన హిందూపురం పట్టణంలోని బాపూజీ నగర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అల్లు అర్జున్ అభిమానులు బాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. కార్యక్రమంలో అల్లు అర్జున్ అభిమాన సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను ఘనంగా జరుపుకున్నారు.

## తుఫాన్ తో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని... తడిచేట పంటలను ప్రభుత్వమే గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి .మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా రైతులు వేరుశనగ, మొక్కజొన్న ఇతర ప్రధాన పంటలను సాగు చేశారని, పంటలు దిగుబడి వచ్చే సమయంలో తూఫాన్ వలన నష్టం జరిగిందని,అరకొరగా పండిన పంటలన్ని కోతలు జరుగుతున్నాయని, కాని గిట్టుబాటు ధరలు అమాంతం తగ్గిపోవడంతో, రైతులు పెట్టిన పెట్టుబడులు రాక.. చేసిన అప్పులు తీర్చలేక అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం క్వింటా మొక్కజొన్నలను రూ. 2,500తో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, వేరుశనగ 42 కిలోల బస్తా రూ. 3500తో మద్దతు ధరతో , పత్తి క్వింటా ధరను రూ. 10వేలతో కొనుగోలు చేయాలని, రబీ సీజన్ ప్రారంభం అయినందున రైతులకు 90 శాతం సబ్సిడీతో పప్పు శనగ పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## జిల్లాకు చేరిన1822 మెట్రిక్ టన్నుల యూరియా

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నర్మదా కంపెనీ కి చెందిన 1822 మెట్రిక్ టన్నుల యూరియా సోమవారం జిల్లాకు అనంతపురం ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీఖాన్ తెలిపారు. నగర శివారులోని రైల్వే వేగన్లకు చేరిన యూరియాను ఆయన పరిశీలించారు. వచ్చిన 1822 మెట్రిక్ టన్నుల యూరియాలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ కు 1220మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్లకు 602 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు ఏడిఏ తెలిపారు.



# బీజేపీ ఆత్మీయ సమావేశానికి వేలాదిగా తరలిరండి

## పిలుపునిచ్చిన బీజేపీ నాయకుడు పోతుల సురేష్



తాడిమర్రి మేజర్ న్యూస్ బీ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం బీజేపీ నాయకుడు పోతుల సురేష్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తన వర్గంతో కలసి మండల బీజేపీ కార్యకర్తలు, నాయకులతో సమావేశమై పార్టీ బలోపేతంపై చర్చించారు. సురేష్ మాట్లాడుతూ, రాబోవు నెల 9 న శ్రీ సత్య సాయిలో జరిగే ప్రజా ఆత్మీయ సమావేశానికి వేలాదిగా తరలిరావాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, బీజేపీ పార్టీ బలపర్చడంలో ప్రతి కార్యకర్త ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని పేరుపేరునా పరిచయం చేసుకుని, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ బలోపేతం కోసం అర్నిశం కృషి చేయాలని సురేష్ పిలుపునిచ్చారు.పోతుల సురేష్ అల్లుడు మనోజ్ మాట్లాడుతూ, పోతుల సురేష్ గురించి ఈ క్రింది విషయాలు తెలిపారు: ఉమ్మడి జిల్లాలపై పట్టు: పోతుల సురేష్ ఉమ్మడి జిల్లాల్లోని ప్రతి ప్రాంతాన్ని తన నోటితో ఏకధాటిగా చెప్పగల సామర్థ్యం కలవారు. సుపరిచితుడు: ఆయన ఉమ్మడి జిల్లాల్లో ప్రజలకు, పార్టీలకతీతంగా సుపరిచితులు.పార్టీ బలోపేతం: ఆయన ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ బలపడుతుందని మనోజ్ గట్టిగా వ్యాఖ్యానించారు.అదేవిధంగా, ఈ ఆత్మీయ సభకు వచ్చిన వారిని ఉద్దేశించి మనోజ్ ఈ విధంగా అన్నారు: నిరంతర సంప్రదింపులు: ఈరోజు కేవలం ఆహ్వానించి సమావేశం అయిపోగానే వెనక్కి మరలిపోకుండా, తాము మళ్లీ మళ్లీ వచ్చి, మీతో ఫ్రెండ్లీగా కలిసిపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పోతుల సురేష్ నాయకత్వంలో సమస్యలను పరిష్కరించుకుందామని, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ పోతుల సురేష్ నాయకత్వంలో ముందుకు నడవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గంగలకుంట గోపాల్ రెడ్డి , బి జే పి మండల కన్వినర్ దేవర రామోహన్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున , ఆరవేటి ఆనంద్ , కృష్ణమ నాయుడు, ఆరవేటి గంగాధర్ , చిల్లకొందయ్యపల్లి అది, రమణ, రామాపురం చంద్ర బాబు నాయుడు , నిడిగల్లు నాయుడు , ఆంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు .

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి..



**బుక్కపట్నం మేజర్ న్యూస్:** విద్యార్థులు విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు నేటి సమాజంలో జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడే ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాచ్, బాల్య వివాహాలు అంశాలపై అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని, విద్యార్థులు మహిళా రక్షణకై ప్రభుత్వము అనేక చట్టాలను తీసుకువచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం.

### హాజరైన వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈరలక్కప్ప, జెడ్పిటిసి అనంతరాజు

**రొళ్ల రూరల్ న్యూస్ :** మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని దళిత సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరలక్కప్ప, జడ్పిటిసి అనంతరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రలక్కప్ప మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా నేడు భారతీయులందరూ రాజ్యాంగ హక్కులను స్వేచ్ఛగా పొందుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి పౌరుడు ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ప్రతి గ్రామంలోని ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బి ఆర్ అంబేద్కర్ ల్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ పాల్గొన్న జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి

**అమరాపురం మేజర్ న్యూస్ అక్టోబర్ 27:** మడకశిర నియోజకవర్గం పరిధిలోని బేగార్లపల్లి నందు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో అమరాపురం మండలానికి చెందిన అంబేద్కర్ యూత్ తరఫున జడ్పిటిసి సారక్క నరసింహమూర్తి మరియు వారి సన్నిహితులతో కలిసి హాజరైనారు. జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి మాట్లాడుతూ బేగార్లపల్లిలో జరిగిన ఈ పండుగ వాతావరణం మన అమరాపురం మండల కేంద్రంలో కూడా జరిగి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, అంబేద్కర్ యూత్ ఉదగూరు దేవరాజు, నవీన్ కుమార్, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ చంద్రప్ప, ఆలదప్పలి నరసింహమూర్తి, దేవరాజు మరియు శివ కుమార్, రామాంజనేయులు, కెంకెర సిద్దేశ్వర తదితరులు పాల్గొన్నారు.



## మానసిక ఆరోగ్య అవగాహనపై ప్రత్యేక కార్యక్రమాలు



**ఆత్మకూరు మేజర్ న్యూస్ అక్టోబర్ 27:** ఆత్మకూరు మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో సోమవారం నాడు మానసిక ఆరోగ్యం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ విశ్వనాథరెడ్డి గారు మాట్లాడుతూ ఈరోజుల్లో వేగవంతమైన జీవనశైలిలో మానసిక ఆరోగ్య ప్రాముఖ్యత మరింతగా పెరుగుతోంది. ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతే ముఖ్యమని వారు సూచిస్తున్నారు. సానుకూల ఆలోచనలతో జీవించడం, కుటుంబం మరియు మిత్రులతో మనసులోని మాటలను పంచుకోవడం వంటి చర్యలు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. సామాజిక మాధ్యమాలు, పాఠశాలలు, కార్యాలయాలు “మనసు సంతోషంగా ఉంటే జీవితం సంతోషంగా ఉంటుంది” అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అంతేకాదు ఎగ్జామ్ టైమ్ లో ఎక్కువ డ్రెస్ లోను అవ్వకుండా ఎలా చదువుకోవాలి చెడు వ్యసనాల కు లోన్ అవ్వకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొబైల్స్ వేసనాన్ని తగ్గించుకోవాలి. వ్యసనం అంటే ఏమిటి అని వివరించడం జరిగింది. ఇందులో భాగంగా డాక్టర్ సబిహాస్ సుల్తాన,జిడిఓ మేడం( డిడిఓ) మేడం, ప్రిన్సిపల్ లీమరోస్, సూపర్వైజర్ మధుబాబు, ఎం,ఎల్, హెచ్ ప్రీతి, ఆశా కార్యకర్తలు రమణమ్మ, అలివేలమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతికి అనంత సంతాపం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం పరాకువాండ్లపల్లెలో సోమవారం రెడ్డప్ప రెడ్డి తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న అనంత వెంకటరామిరెడ్డి పరాకువాండ్లపల్లెకు చేరుకుని దేశాయి రెడ్డప్ప రెడ్డి పార్థివదేహానికి నివాళి అర్పించారు. అనంతతో పాటు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కడపల మోహన్ రెడ్డి, అత్తార్ చాంద్ బాషా, కదిరి మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి తదితరులు నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న దేశాయి రెడ్డప్ప రెడ్డి జెడ్పీ చైర్మన్‌గాను, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గానూ విశేష సేవలు అందించారని అనంత వెంకట రామిరెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధితో పాటు వెనుకబడిన కదిరి ప్రాంతంపై చెరగని ముద్రవేసుకున్నారని తెలిపారు. రైతాంగం సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండేవారని అన్నారు. నైతిక విలువలతో రాజకీయాలు చేశారని, తమ కుటుంబానికి ఆత్మీయులని పేర్కొన్నారు. ఎంతో మంది రాజకీయ నాయకులకు దేశాయి రెడ్డప్ప రెడ్డి మార్గదర్శకులుగా నిలిచారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని పేర్కొన్నారు.



## నూతన ఉపాధ్యాయులకు యుటిఎఫ్ ఆత్మీయ ఆహ్వానం

**కదిరి, మేజర్ న్యూస్:** మెగా డీఎస్సీ 2025 ద్వారా ఎంపికై కదిరి మున్సిపల్ ఉన్నత పాఠశాల వీవర్స్ కాలనీ నందు నూతనంగా చేరిన ఉపాధ్యాయులు ఎస్. నాగరాజు, కే ఈశ్వరయ్య లకు కదిరి అర్బన్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆత్మీయ ఆహ్వానం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, జిల్లా యుటిఎఫ్ కోశాధికారి డి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో యూ.టీ.ఎఫ్ పట్టణ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మధుసూదన్, రెడ్డి రాజేష్ ఆధ్వర్యంలో జ్ఞాపిక, సేవ పుస్తకం ఇచ్చి ఆహ్వానం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు మంచి క్రమశిక్షణ తో పాటు క్రీడా రంగంలో రాణించే విధంగా తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు చేరుకునే దిశగా తమ వంతు ప్రయత్నం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యు.టి. ఎఫ్ సీనియర్ నాయకులు సుధాకర్, మధుసూదన్ రెడ్డి,భార్గవ్, పవన్ పాల్గొన్నారు.

## సేవా భావం కలిగిన ఆర్యవైశ్యులు రాజకీయాలలో విరివిగా ప్రవేశించాలి

### బిజెపి నాయకుడు పోతుల సురేష్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** దాతృత్వం, సేవాగుణం సమాజ హితం కోరే ఆర్యవైశ్యులు తమ వ్యాపారాల తో పాటు సమాజానికి సేవలందించే రాజకీయాలలోకి విరివిగా రావాలని వారి ప్రాధాన్యత పెరిగేలా కృషి చేయాలని బిజెపి నాయకులు పోతుల సురేష్ తెలిపారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో సోమవారం ఆర్యవైశ్య సంఘం నాయకులు, బిజెపి నాయకులు నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి పోతుల సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతృత్వం, సేవా రంగాల్లో తో పాటు వ్యాపారరంగంలోనూ ప్రతిభ చాటుతున్న ఆర్య వైశు ్యలు సమాజానికి సేవలందించే రాజకీయ రంగంలో మరింత గా రావాలని, రాజకీయ రంగంలో రాణిస్తున్న ఆర్యవైశ్యులను పూర్తిగా తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. గత 15 సంవత్సరాలుగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రభుత్వం విప్లవాత్మక పథకాల ద్వారా దేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయికి చేర్చిందని ప్రజా సంక్షేమం దేశ సమగ్ర అభివృద్ధికి బిజెపి ప్రభుత్వాలు కృషి చేస్తున్నారన్నారు. నవంబర్ 9న ఎమ్మెల్సీ సునీత తమ ఆధ్వర్యంలో పుట్ట పర్తిలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయడానికి పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు, బిజెపి నాయకులు తరలి రావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు పోతుల సురేష్ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలిండియా వైశ్యా ఫెడరేషన్ మండల అధ్యక్షునిగా కృష్ణ మహేష్ కుమార్ ను, ఉపాధ్యక్షులుగా రత్నం ను, సెక్రటరీగా నాగరాజు ను, కోశాధికారిగా శ్రీధర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని పోతుల సురేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకదారి వెంకటేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు హరినాథ్, సూర్య నారాయణ, బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్, పలువురు ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

## బీసీ బాలుర వసతి గృహ సమస్యల పరిష్కారంపై విద్యార్థుల డిమాండ్



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలంటూ పీడీఎస్యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బీసీ ఏఎస్డబ్ల్యూ అధికారి లీలావతి కి వినతిపత్రం అందించారు.జిల్లా పీడీఎస్యూ అధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ, హాస్టల్లో సుమారు 50 మంది విద్యార్థులు కష్టసాధ్యమైన పరిస్థితుల్లో ఉన్నారని వెల్లడించారు. విద్యార్థులు ఉంటున్న గదులకు డోర్లు, కిటికీలు సరిగా లేవని, కిటికీలకు దోమతెరలు లేకపోవడం వల్ల జ్వరాలు వస్తున్నాయని తెలిపారు. గదుల పైకప్పు దెబ్బతిని వర్షాకాలంలో నీరు కారుతూ ఉండడంవల్ల విద్యార్థులు భయంతో జీవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే హాస్టల్ వెనుక చెత్తా చెదారం పేరుకుపోయినదని, దానిని శుభ్ర పరచే చర్యలు ఎవరూ తీసుకోవడంలేదని మండిపడ్డారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం పట్ల వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఇన్‌ఛార్జ్ వార్డెన్‌గా ఉన్నందున విద్యార్థుల సమస్యలపై సమర్థంగా పర్యవేక్షణ జరగడం లేదని విమర్శించారు. ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.ఈ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని పీడీఎస్యూ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నందీశ్, అభి, దిలీప్, నరసింహ, అజయ్, కిరణ్, అనిల్, రఘు, ప్రవీణ్, నిరంజన్, నరేష్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే పాపంపేట భూములపై ప్రకాష్ రెడ్డి విష ప్రచారం

**- పరిటాల కుటుంబంకు సంబంధం లేని విషయంలో అనవసర విమర్శలు తగదు**

**-దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపి ముత్యాలు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాజకీయ లబ్ధి కోసమే అనంతపురం రూరల్ మండలం పాపంపేట భూములకు సంబంధం లేని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబం పై మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి విష ప్రచారం చేస్తున్నారని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు విమర్శించారు. సోమవారం నగరంలో ఆయన దళిత సైన్యం జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి కదిరయ్యతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాపంపేట భూముల అంశంలో ప్రకాష్ రెడ్డి పూటకోమాట మార్చి, ఏమి జరగక పోయిన... అంత జరిగిపోతున్నట్లు.. అక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్నారని మండిపడ్డారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అన్ని వర్గాల ప్రజలు సుఖ -సంతోషాలతో ఉండాలని రాప్తాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తుంటే ...వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు రాకుండా చేస్తుందేమో భయంతోనే ప్రకాష్ రెడ్డి కల్లుతాగిన కోతిలా వాగుతున్నాడని విమర్శించాడు.ప్రకాష్ రెడ్డి 2019 నుంచి 2024 వరకు రాప్తాడు నియోజకవర్గంలో పదవిని అడ్డం పెట్టుకొని అడ్డదిడ్డంగా సంపాదించిన సొమ్మునంత కక్కిస్తామని, మీ కుటుంబ సభ్యులు ప్రజల్ని నిలువదోపిడి చేసి వందల కోట్ల రూపాయలు సంపాదించి హైద్రాబాద్,అనంతలో ప్రైవేట్ సామ్రాజ్యం నిర్మించుకొని కోట్లకు పడగలెత్తిన సంగతి అందరికీ తెలుసు అన్నారు. పేదల భూములు కబ్జాలు కబ్జా చేసింది అందరికీ తెలుసు అన్నారు.పాపం పేటలో ఒక్క సెంటు స్థలం కూడా కబ్జాకు గురికాలేదని ఒక వేళ కబ్జా అయ్యిందని నిరూపిస్తే నువ్వు చెప్పిన సవాలుకు సిద్ధమని లేదంటే మీరు రాజకీయ సన్యాసం చేయుటకు సిద్ధంగా ఉండాలని సవాలు విసిరారు. పాపం పేట వాసులకు ఎల్లవేళలా అండగా పరిటాల సునీతమ్మ ఉంటారని, తాము కూడా దళిత సంఘం ఆధ్వర్యంలో పరిటాల కుటుంబంకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత సైన్యం రాప్తాడు నియోజకవర్గ పాలచర్ల పెద్దన్న పాల్గొన్నారు.



## గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తీసుకెళ్లిన శివరాములు

**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాగే లింగనపల్లి గ్రామానికి చెందిన నరసింహమూర్తి ఇంటి నిర్మాణం పనుల్లో భాగంగా సారవే మానుల కట్టమీద పనిచేస్తూ జారి కింద పడడంతో కాలు ఫ్యాక్చర్ అయింది.



దీంతో నడవడానికి నరసింహమూర్తి పలు ఇబ్బందులు పడుతు మధుగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం కుటుంబీకులు తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్య చికిత్స కోసం తుమకూరు సిద్ధార్థ ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఆగలి టిడిపి నాయకుడు మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎంఆర్ శివరాములు తన సొంత కారులో గాయపడిన నరసింహమూర్తిని సిద్ధార్థ తుంకూర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అతనికి డాక్టర్ సూచించిన అవసరమైన మందులను ఇప్పించి వైద్య ఖర్చులకోసం రూ. 2000 రూపాయలు నగదు ఆర్థిక సాయం అందించి అగళి టిడిపి నాయకుడు ఎమ్మార్ శివరాములు తన ఉదారతను చాటుకున్నాడు. దీంతో ప్రమాదంలో గాయపడిన వెంటనే స్పందించి ఎంతోకొంత ఆర్థిక సాయం అందించిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అగళి ఎం ఆర్ శివరాములకు, నరసింహమూర్తి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అయ్యప్ప గర్భాలయానికి రూ.10వేలు వితరణ




**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలో ఎం. కొత్తపల్లి బండపై శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానము పైభాగంలో నూతన గర్భాలయ నిర్మాణానికి బ్యాంక్ శీను తమ వంతుగా రూ. 10వేలు, తహశీల్దారు శ్రీనివాసులురెడ్డి, ఎంపిడివో శివ రాంప్రసాద్ రెడ్డి, ఎంఈఓ సురేష్ బాబు, రమణ సమక్షం లో నగదు అందించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలి పారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి నూతన గర్భాలయ నిర్మాణానికి బ్యాంక్ శీను తమ వంతుగా పదివేలు విరాళంగా అందించడం అభినందనీయం,నూతన ఆలయ నిర్మాణం పనులకు, అలాగే అన్నదాన సత్రం సదుపాయాలకు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని పిలుపు నిచ్చారు. అంతక ముందు కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి విగ్రహానికి ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి అధికారులు సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడంతో ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ ఫకృద్దీన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టైలర్ నిజాం,గ్రామ పంచాయతీ కార్యదర్శి శంకరయ్య, మండల కో ఆర్డినేటర్ రమణ నాయక్,సీఆర్పీ కేశవ, వర్క్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్, ఫ్రూట్స్ శీను భక్తులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జ్ ఈరలక్కప్ప



**గుడిబండ, రూరల్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గుడిబండ మండలం జి ఎస్ తాండ గ్రామంలో సోమవారం ఇంచార్జ్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో నాయకులు నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వారు తిరిగుతూ, ప్రజల నుండి సంతకాలను సేకరించారు..ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కుట్రలను ప్రజలంతా ఐక్యమై తిప్పికొట్టాలని ఈరలక్కప్ప పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్య, వైద్యం పేదలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో గత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కొత్త మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసిందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ గొప్ప ఆశయానికి తూట్లు పొడిచి, వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ప్రభుత్వం తెర వెనుక ప్రయత్నాలు చేస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో విప్లవాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఉచిత విద్యుత్ మొదలుకొని అమ్మఒడి వరకు అన్నింటినీ రద్దు చేసే కుట్ర జరుగుతోందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఈ సంతకాల సేకరణలో పాల్గొనాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి ఎల్ యంజారేగౌడ్, ఎంపీపీ రాధమ్మ, నాగరాజు, చంద్రనాయక్, సర్పంచులు, ఎంపీటీసీ లు, పంచాయతీ కార్యకర్తలు, నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# "మహిళల భద్రత.. శక్తి టీమ్ స్ఫూర్తిదాయక అవగాహన కార్యక్రమం"

**జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో**
**మహిళా పోలీసుల శక్తివంతమైన చైతన్య యాత్ర**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా ఎస్పీ . జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం మహిళా పోలీస్ స్టేషన్ శక్తి టీమ్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, సామాజిక అవగాహనపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక, కె ఎస్ ఆర్, పాఠశాలలో విద్యార్థులతో సమావేశమై శక్తి టీమ్ సభ్యులు పలు ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. వారు శక్తి యాప్ యొక్క డౌన్‌లోడ్ విధానం, అప్లికేషన్ ఉపయోగాలు గురించి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ఎంత ఉపయోగకరమో విద్యార్థులకు చెప్పారు. మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న నేరాల నివారణ, వాట్సాప్ డిపిలు, పెట్టుకోవడం వల్ల వచ్చే మోసాలు, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ ద్వారా ఎదురయ్యే ప్రమాదాలు, అజ్ఞాత వ్యక్తులతో ఫోటోలు తీసుకోవడం వల్ల జరిగే బ్లాక్‌మెయిల్ పరిస్థితులు వంటి అంశాలపై శక్తివంతమైన చైతన్యం కల్పించారు. అలాగే డయల్. 100 / 112 / 1098 / 181 వంటి హెల్ప్‌లైన్ నంబర్ల గురించి వివరించారు. ఫేక్ కాల్స్, ఓటిపి మోసాలు, బ్యాంక్ కాల్స్ దందాలు, సైబర్ నేరాలు, ఏటీఎం, మోసాలు, డ్రగ్స్ ప్రమాదాలు గురించి విద్యార్థులను అప్రమత్తం చేశారు. సెల్ఫ్ డిఫెన్స్ టిప్స్ కూడా నేర్పి, అత్యవసర పరిస్థితుల్లో తామే తమ రక్షణ ఎలా చేయాలో ప్రాక్టికల్‌గా చూపించారు. ఇంకా శక్తి యాప్ లోని నైట్ షెల్టర్ సదుపాయం, ఆటో లేదా వాహన ప్రయాణంలో డ్రైవర్ అనుమానాస్పదంగా కనిపిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మహిళలు, యువతులు తమ భద్రత పట్ల ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, సాంకేతిక సదుపాయాలను వినియోగించుకోవాలని శక్తి టీమ్ సభ్యులు సూచించారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యం: ఎస్పీ జగదీష్

**"ప్రతి పిటీషన్‌కి చట్టపరమైన పరిష్కారం చూపండి" జిల్లా ఎస్పీ ఆదేశాలు!!**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన ప్రతీ పిటీషన్‌ను లోతుగా విచారించి, చట్ట పరిమితుల్లో ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ. జగదీష్ సూచించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 145 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ , ఒక్కొక్కరి సమస్యను వ్యక్తిగతంగా విని స్పందించారు. ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖిగా మాట్లాడి, వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు జారీ చేస్తూ, ప్రతి ఫిర్యాదును త్వరితగతిన, నాణ్యతతో పరిష్కరించాలనీ ఆదేశించారు. జగదీష్ మాట్లాడుతూ "ప్రజలు పోలీసులపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మనందరి బాధ్యత. ప్రతి ఫిర్యాదు వెనుక ఒక బాధ, ఒక ఆశ ఉంటుంది. చట్టపరంగా దానిని పరిష్కరించడం పోలీస్ వ్యవస్థ యొక్క ప్రాధమిక ధర్మం" అని అన్నారు. ఈ సందర్భంగా భార్యాభర్తల వివాదాలు, కుటుంబ సమస్యలు, రహదారి వివాదాలు, స్థల సంబంధిత కేసులు తదితర అంశాలపై పలు పిటీషన్లు అందినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ కార్యక్రమం ద్వారా పోలీసు వ్యవస్థపై ప్రజల నమ్మకం మరింత బలపడుతోందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.





# దహన సంస్కారాలకు రూ 5000 రూపాయలు అందజేసిన కాలవ సన్నన్న

**భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు**
**కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న క్లస్టర్ ఇంచార్జ్ కలవ సన్నన్న**

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** సోమవారం గుమ్మగట్ట మండలం రంగసముద్రం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పాలయ్య మరణవార్త తెలుసుకున్న రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల టిడిపి నాయకులతో కలిసి క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న,పాలయ్య, స్వగ్రామానికి చేరుకొని , భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి న మండల క్లస్టర్ ఇంచార్జ్ కలవ సన్నన్న,అనంతరం పాలయ్య ,కుటుంబ సభ్యులకు ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన తెలిపారు .వారి మరణం తమకెంతో బాధ కలిగిస్తోందని వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బేలోడు సంజీవ, 75 వీరాపురం సర్పంచ్ నాగరాజు, సర్పంచ్ శివకుమార్ , పై దొడ్డి రాజు , రామచంద్ర రెడ్డి, డీలర్ రవి,ఓబన్న , తదితరులు పాల్గొన్నారు.

# భారత్ కమల్ పురస్కార్ 2025 అవార్డు అందుకున్న డా విజయ్ సాయికుమార్



**అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 27:** న్యూఢిల్లీకి చెందిన భారత్ సేవా సొసైటీ వారు ప్రతిష్టాత్మకంగా ఏటా ఇచ్చేటువంటి లిభారత్ కమల్ పురస్కార్ 2025లి అవార్డును లిఅనంతపురం జిల్లా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ కు ప్రకటించారు. న్యూఢిల్లీలో కృషీ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంనికి ప్రత్యక్షంగా విజయ సాయికుమార్ హాజరు కాలేకపోవడంతో వారు పోస్ట్ ద్వారా అవార్డును పంపారు. ఈ అవార్డును అనంతపురం జిల్లా రాయదుర్గం ప్రస్తుత ఎమ్మెల్యే మరియు విప్ మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. సాయి ట్రస్ట్ ద్వారా గత 36 సంవత్సరాలుగా అనేక ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు గాను ఈ అవార్డుకు ఎంపిక చేశారని ఈ అవార్డు ద్వారా తమ బాధ్యత మరింత పెరిగిందని ఎంతోమంది స్ఫూర్తితో సమాజ సేవ చేస్తున్నారని డాక్టర్ విజయ సాయికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర, విజయభాస్కర్, సత్యసాయి కళ్యాణ మండపం ఇంచార్జ్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలుకు సహకరించండి

**వ్యవసాయ శాఖ మంత్రికి ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** నియోజకవర్గ రైతులు పండించిన మొక్కజొన్న ఉత్పత్తులను గిట్టుబాటు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సోమవారం తన ఈ మెయిల్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడుకు పంపిన లేఖలో విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని రాయదుర్గం, గుమ్మగట్ట, డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లోని రైతులు దాదాపు 12,115 హెక్టార్లలో మొక్కజొన్న సాగుచేసినట్లు ఆయన తెలిపారు. పంట దిగుబడి సంతృప్తి కరంగా వచ్చినప్పటికీ గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కనీస మద్దతు క్వింటాల్ ధర రూ. 2,400 లు నిర్ణయించగా, దళారులు సిండికేట్గా ఏర్పడి క్వింటాల్ రూ. 1,700లకే కొనుగోలు చేస్తూ రైతులను వంచిస్తున్నారన్నారు. అలాగే తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలతో రైతులు ధాన్యాన్ని ఎండబెట్టడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున మంత్రి స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించి, రైతుల పంటలను గిట్టుబాటు ధరతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

**ఎన్ఎస్ఎస్ శిబిరంలో హెచ్ఎం హేమలత**




రాయదుర్గం, మేజర్ న్యూస్: విద్యార్థి దశ నుండే విద్యార్థులు సామాజిక సేవాభావం అలవరచుకోవాలని 74 ఉడేగోళం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం హేమలత విద్యార్థులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉడేగోళంలో చేపట్టిన 7 రోజుల సేవాకార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం ప్రత్యేక శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సేవకు ప్రతీకగా నిలిచే ఎన్ఎస్ఎస్ విభాగంలో విద్యార్థులు చేరడం అభినందనీయమన్నారు. ఎన్ఎస్ఎస్ పథకం సేవా కార్యక్రమాలకే పరిమితం కాదని, విద్యార్థుల ఉన్నత చదువులు, ఉద్యోగాలలో ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్ ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం ఆమె ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలిసి భూపసముద్రం రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కలుపుమొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఇర్షాద్ అహమ్మద్, గ్రామ సర్పంచ్ దురుగమ్మ భర్త ఉలుగప్ప, మద్దానేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మెన్ బసవరాజు, ఇంచార్జి అధ్యాపకులు నగేష్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మాజీ జడ్పీటీసీలు గోవిందప్ప, విజయ్ కుమార్ , ధరణేష్, అప్పాజి, మాజీ ఎంపీటీసీ పురుషోత్తంతో పాటు సీనియర్ అధ్యాపకులు వీరేష్, శ్రీనివాసులు, ఓబులేశు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులను తొలగిస్తామని ఇబ్బందులకు గురి చేయొద్దు..

**ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీ ఆర్ దాస్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా సర్వజన ఆస్పత్రిలో పనిచేస్తున్న 50 సంవత్సరాలు నుండి పారిశుధ్య కార్మికులను తొలగిస్తామని కాంట్రాక్టర్ ఇబ్బందులు గురిచేయడాన్ని విరమించుకోవాలని... ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ ఆధ్వర్యంలో ఆస్పత్రి ఆర్ఎంఓ, డిప్యూటీ ఆర్ ఎం ఓ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు పైబడిన కార్మికులను తీసేస్తామని, జీతం ఇవ్వలేమని, జీతాలను తగ్గిస్తామని కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు చెబుతున్నారని, ఎన్నో సంవత్సరాలుగా పనిచేసిన కార్మికులను ఉన్న ఫలంగా ఉపాధి కోల్పోయి .. వారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ప్రభుత్వం 62 సంవత్సరాల వరకు ఉద్యోగులను తొలగించామని .. చెబుతుంటే ఇక్కడ మాత్రం 50 సంవత్సరాలకు తీసేస్తామని దారుణమని, వెంటనే ఈ ప్రయత్నాన్ని విరమించుకోవాలని.. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీఎం నర్సింహులు ,సూరి ,నాగమ్మ, రామ్మోహన్ ,అదేవిధంగా రామకృష్ణ, వీడియో శివ శాంతి కుమారి ,ప్రభావతి, జయప్ప, రాము తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు అలవాటు పడితే మరణమే

**ఆలమూరులో ఆరవ రోజు కొనసాగిన ఎన్ఎస్ఎస్ విద్యార్థుల జాతీయ సమైక్య శిబిరం**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జాతీయ సేవ పథకంలో భాగంగా స్థానిక ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాల మేరకు యూనిట్ 1 జాతీయ సమైక్య శిబిరాన్ని ఆలమూరు గ్రామ సర్పంచ్ జి.సౌమ్య ఆధ్వర్యంలో సోమవారం అరవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామంలో పాఠశాల విద్యార్థులతో కలసి మాదక ద్రవ్యాల నిర్మూలన , అక్రమ రవాణ పై గ్రామ విధులలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాఠశాలలో పిల్లల పట్ల సామాజిక ప్రవర్తన ఇందులో పిల్లవాడిని కొట్టడం, తన్నడం లేదా ఊపడం వంటి శారీరక వేధింపులకు గురి అయినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్. ఎమ్ . కె.రవి ప్రసాద్,ఎన్.ఎస్. ఎస్ పిఓలు జి.ఆనంద్ బాబు , టి.సుదర్శన్ రెడ్డి వాలంటీర్లు,కృతిక,నవిత,గౌతమి,హారిక,నవ్య, షర్మిల, మల్లీశ్వరి, కుష్మిద,ప్రవీణ్, ప్రకాష్,నరేష్, రోహిత్, విష్ణు వర్ధన్,మురళి తదితరులు పాల్గొన్నారు.



# ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉమ్మడి అనంతపురం జిల్లా నాగమద్దయ్య యం శ్రీరామ్ తో కలిసి కళ్యాణదుర్గం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేసి స్టేషన్లోని రికార్డులను పరిశీలించారు. తదుపరి నగరం లోని మద్యం షాపులను సందర్శించి షాపుల వద్ద వినియోగా దారులు కొనుగోలు చేసే మద్యం నాణ్యమైనదో లేదా నకిలీదో వారే స్వయంగా వారి స్వంత మొబైలు ఫోన్ నుంచి స్కాన్ చేసి కనుక్కొనే విధంగా ఏర్పాటు చేసిన ఎక్సైజ్ సురక్ష మొబైలు ఆప్ గురించి అవగాహన కల్పించి ఎక్సైజ్ సురక్ష మొబైలు ఆప్ గురించిన కరపత్రాలు మద్యం వినియోగ దారులకు పంచారు. అదేవిధంగా ప్రతి మద్యం సీసాను స్కాన్ చేసి అమ్మాలని నౌకర్లని,మద్యం యాజమనులని ఆదేశించారు. అదేవిధంగా నకిలీ మద్యంపై నిరంతర నిఘాతో కట్టడి చేయాలని కర్ణాటక మద్యం రాకుండా బోర్డర్ మొబైలు పార్టీ తో కర్ణాటక బోర్డర్లో నిరంతరం గస్తీ నిర్వహించాలని మొబైలు పార్టీ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా బెల్ట్ షాపులు ఎక్కడ ఉండకూడదు అని, ప్రభుత్వ నియమ నిభందనలు ఉల్లంఘించి లైసెన్స్ కలిగిన మద్యం షాపుల నుంచి బెల్ట్ షాపులకి మద్యం సరఫరా చేస్తే చట్టపరంగా కఠిన దండన తప్పదని, లైసెన్సు రద్దు కు సిఫార్సు చేస్తామని, ఎంతటి వారైనా ఉపేక్షించమని ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్ హెచ్చరించారు. అదేవిధంగా జిల్లాలో అన్నీ మద్యం షాప్స్, బార్ల వద్ద ఎక్సైజ్ సురక్ష మొబైలు ఆప్ గురించిన గోడ పత్రాలని అతికించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డి సోమశేఖర్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కళ్యాణదుర్గం, జి.శంకర్ నారాయణ, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కళ్యాణదుర్గం వారు సిబ్బంది ఇమ్రాన్ హెడ్ కానిస్టేబుల్స్, ఎం నరసరాజు, ప్రతాప్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.







## ఘనంగా శ్రీ సత్య సాయి బాబా వారి శతవర్ష జన్మదినోత్సవ కార్యక్రమం

### సేవా సమితి ఆధ్వర్యంలో ఏడు గంటలకు సామూహిక వివాహాలు నిర్వహణ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శతవర్ష జన్మదినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా హిందూపురం శ్రీ సత్య సాయి సేవాసమితి వారి ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహ మహోత్సవములు స్థానిక పరమేశ్వరి హాల్లో ఏడు జంటలకు సామూహిక వివాహాలు నిర్వహించారు. అనంతరం నూతన వధూవరుల జంటలకు ఇంటి సామాగ్రిని సేవా సమితి వారు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు శ్రీ లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, రాష్ట్ర విద్యా విభాగం కోఆర్డినేటర్ మధుసూదన్ రావు, రాష్ట్ర యువ విభాగం కోఆర్డినేటర్ గౌతమ్ జిల్లా సేవాదళ్ కో ఆర్డినేటర్ శ్రీ సీతారాములు, సమితి కన్వీనర్ శ్రీకాంత్, సమితి కోఆర్డినేటర్లు ఇతర సేవాదళ్ సభ్యులు, సత్యసాయి భక్తులు, భజన బృందం వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు పంపిణీ

కుందుర్పి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ( ఏపీటీఎఫ్) ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లను పంపిణీ చేశారు. 2025 డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎన్నికై మండలంలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఇతను ఉపాధ్యాయులకు సోమవారం సర్వీస్ రిజిస్టర్లను అందించినట్లు ఏపీటీఎఫ్ మండల శాఖ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు మంజునాథ, ప్రధాన కార్యదర్శి మైలారప్ప, జిల్లా కౌన్సిలర్లు రవికుమార్, శిరీష, ఈరప్ప, రామప్ప, శీనా, నింగప్ప సతీష్ మహేంద్ర అఖిల్, అలివేలమ్మ పవన్ మురళి నాగభూషణ, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. సేవ పుస్తకాలు అందచేసిన ఉపాధ్యాయులకు ఏపిటిఎఫ్ సీనియర్ నాయకులు బిసి తిమ్మప్ప, బి బొమ్మయ్య శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

శింగనమల,మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా పై దాడులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని శింగనమల మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పేర్కొన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శింగనమల తహశీల్దార్ శేషారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సినియర్ జర్నలిస్ట్ మునెప్ప మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు, భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్యంలో సరికాదని తెలిపారు. తక్షణమే పత్రికా విలేఖరి పై బెదిరింపులకు దిగిన వారిని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బికేయస్ మండల రిపోర్టర్ పెద్దన్నపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛను హరించడమే అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల మండల జర్నలిస్టులు నాగేష్, నాగేశ్వరావు, ఆదినారాయణ, సూరి,నాగశేషు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: అనంతపురం నగర శివారులోని నారాయణపురం గ్రామంలో, పోలీసు అమరవీరుల స్మారక వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ గారి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ "దేశం కోసం, ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరిచిపోలేనివి. వారు చూపిన ధైర్యసాహసాలు ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శం కావాలి" అని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు. సిఐ జగదీష్ గారు పోలీసు సేవా విలువలను ప్రజలకు వివరించి, సమాజంలో శాంతి, భద్రత కోసం ప్రతి పౌరుడు చైతన్యవంతుడిగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల్లో దేశభక్తి, పోలీసు పట్ల గౌరవ భావం పెంపొందింది.

## దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం

పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 106 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు. అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు. పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఓబులేసు, కుమ్మనమల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణదుర్గం పట్టణ అభివృద్ధి లక్ష్యంతో అక్రమ దుకాణాలు తొలగిస్తున్నాం

### మున్సిపాలిటీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం పట్టణంలో ప్రతి ఒక్క రోడ్డుకు అడ్డంగా అక్రమ దుకాణాలు ఎక్కువగా ఉన్నాయి. అవి పట్టణ అభివృద్ధి ఇబ్బంది కలిగిస్తున్నాయి. అందుకుగాను వాటిని తొలగించడానికి ముందుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ వివరించారు. ఆర్టీటీ హాస్పిటల్ దగ్గర అక్రమ ఆక్రమించిన బంకులను తొలగించడం పట్ల వంశీకృష్ణ భార్గవ్ వివరణ ఇచ్చారు. మాకు హాస్పిటల్ యాజమాన్యం, వందలాదిగా వస్తున్న గర్భిణీ స్త్రీలు అక్కడ పబ్లిక్ మాకు చాలా ఇబ్బందిగా ఉంది ట్రాఫిక్ గాని, ఇక్కడ వెహికల్స్ పార్కింగ్ చేయడానికి ఇబ్బందిగా ఉందని మాకు ఒక కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఆ కంప్లైంట్ లో భాగంగా పోలీసులు కూడా మాకు ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని అక్కడ ఆక్రమంగా నిర్మించుకున్న దుకాణాలను తొలగించడం జరిగింది. అభివృద్ధిలో భాగంగానే అక్రమ దుకాణాలను తొలగిస్తున్నాం. పట్టణంలో రాబోయే వారం రోజులు కంబదూర్ రోడ్డు, శెట్టూరు రోడ్డు అక్రమ దుకాణాలను తొలగిస్తున్నామని మున్సిపాలిటీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తెలియజేశారు.



## ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా కృష్ణమూర్తి

### మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగిన కుందుర్పి వాసి

కుందుర్పి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర కార్యదర్శిగా కుందుర్పి వాసి కె కృష్ణమూర్తి ఎంపికయ్యారు. 1996 డిఎస్సి లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా ఎంపికైన కృష్ణమూర్తి ఉపాధ్యాయులుగా, మండల రిసోర్స్ పర్సన్ గా పనిచేసిన పదోన్నతిపై ఇంగ్లీష్ అసిస్టెంట్ కుందుర్పి, కొలిమి పళ్ళెం హైస్కూల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేసి గత సంవత్సరం జరిగిన బదిలీల్లో కుందుర్పి హైస్కూల్ కు బదిలీ అయ్యారు. 1996 డీఎస్సీలో ఎస్జీటీలో ఎంపికైన కృష్ణమూర్తి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో నిత్యం పోరాటం చేస్తున్న రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూలో సభ్యత్వాన్ని తీసుకొని కార్యకర్తగా చేరారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో చురుగా పాల్గొంటున్న కృష్ణమూర్తి కుందుర్పి మండల ఎస్టీయు అధ్యక్షుడుగా, కార్యదర్శిగాను పనిచేసే జిల్లా కార్యవర్గ సభ్యులు గాను, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాను, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి వివిధ హోదాల్లో పనిచేస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ నాయకుడుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్న కృష్ణమూర్తిని సోమవారం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు ఆయన ఎన్నిక పట్ల కుందుర్పి మండల ఎస్టీ సమితి హర్షం వ్యక్తం చేసింది. అత్యంత వెనుకబడిన గ్రామీణ ప్రాంతం నుండి, రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కృష్ణమూర్తి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, మాజీ ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర, అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, రఘునాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణారెడ్డి రామాంజనేయులు, అదనపు కార్యదర్శి సూర్యుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై రాష్ట్ర నాయకత్వం ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు.



## పిడుగుపాటుకు రెండు గొర్రెలు మృతి

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని మద్దికేర గ్రామంలో నివసిస్తున్న బంగి శ్రీనివాసులు గొర్రెలు కాస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే కసాపురం గ్రామ సమీపంలో గొర్రెలు మేస్తూ ఉండగా కనురెప్ప పాటు సమయంలో బెస్త కాలనీ దగ్గర పిడుగుపాటుకు రెండు గొర్రెలు మృతి చెందినవని బంగి శ్రీనివాసులు చెప్పడం జరిగింది.





## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి: ఎంఈఓ, కౌన్సిలర్

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున, మండల విద్యాధికారి నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని తెలిపారు. యూ-17 విన్నర్స్ గా సాయి చైతన్య,యూ-17 రన్నర్స్ గా కేజీవీపీ మైనారిటీ,యూ-14 విన్నర్స్ గా సాయి చైతన్య,యూ-14 రన్నర్స్ గా ప్రసాద్ పాఠశాలలు విజేతలుగా నిలిచారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పి.ఈ.టి లు పాల్గొన్నారు.



## రుద్రంపేటలో శివాలయంను సందర్శించిన బిజెపి నాయకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా రుద్రంపేట గ్రామంలో పునర్నిర్మించుకుంటున్న శివాలయానికి అధికారులు అడ్డుపడుతూ ఉండటంతో .. రుద్రంపేట గ్రామస్తులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యదర్శులు సంధి రెడ్డి శ్రీనివాసులు , కె.చిరంజీవి రెడ్డి, అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, విశ్వహిందూ పరిషత్ విశ్వనాథ్ రెడ్డి , ఆర్ఎస్ఎస్ కార్యదర్శి కిషోర్లు సోమవారం సందర్శించి .. శివాలయం పునర్నిర్మాణం గ్రామ ప్రజలతో మాట్లాడారు.

## నగరంలో జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం..
### మూడవ పక్ష ఆడిట్ సందర్శన

**అనంతపురం కార్పొరేషన్:** జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం లో భాగంగా, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మార్గదర్శకాల మేరకు అనంతపురము నగరంలో అమలు చేస్తున్న సిటీ యాక్షన్ ప్లాన్ పై థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించారు. సోమవారం ఐఐటీ తిరుపతి నిపుణులు ప్రొఫెసర్ సురేష్ జైన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నిపుణులు నగరంలోని పలు ప్రాజెక్టులు, పచ్చదనం అభివృద్ధి జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్, కాలుష్య నియంత్రణ చర్యలు, వాహన ఎమిషన్ అవగాహన, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి ఎన్ సి ఏపీ క్రింద చేపట్టిన పనులను పరిశీలించారు.అనంతరం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో సమావేశమైన ఆడిట్ సిబ్బంది కాలుష్య నియంత్రణకై మరియు గ్రీనరీ పెంపొందినకు అనంతపురం నగర పాలక సంస్థ చేపడుతున్న పనులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డాక్టర్ సురేష్ జైన్ వాయు కాలుష్యం, పర్యావరణ ఆరోగ్యం యొక్క ప్రొఫెసర్, ఐఐటీ తిరుపతిలో సివిల్, ఎన్విరాన్‌మెంటల్, ఇంజినీరింగ్ విభాగం హెడ్. నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంట్, ఆర్టీఓ శాఖ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## కదిరి నియోజకవర్గ వైయస్సార్సీపి ఇంచార్జ్
# బిఎస్ మక్బూల్‌పై వ్యాఖ్యలు తగవు

### తనకల్లు మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి




**తనకల్లు, మేజర్ న్యూస్ :** కదిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త బి.ఎస్. మక్బూల్ అహ్మద్ పై తలుపుల మండలం మాజీ కన్వీనర్ ఫయాజ్ చేసిన వ్యాఖ్యలను తనకల్లు మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మండల పరిధిలోని కొక్కంటి క్రాసులో కొండ మల్లికార్జున నివాసము నందు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ కదిరి వైసిపి ఇంచార్జ్ మక్బూల్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. అలాంటి నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం పూర్తిగా అనుచితం. ఇటువంటి వ్యాఖ్యలు పార్టీ గౌరవాన్ని దెబ్బతీస్తాయి. పార్టీ క్రమశిక్షణను అతిక్రమించిన వారికి కార్యకర్తలలో స్థానం ఉండదు, అని హెచ్చరించారు.కదిరి నియోజకవర్గం లోని ప్రతి మండలంలో బి.ఎస్. మక్బూల్ కోసం కష్టపడే నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు. వైఎస్ఆర్‌సీపీ బలోపేతానికి అందరూ ఏకమై కృషి చేస్తున్నారు. నీలాంటి వ్యక్తుల వల్ల పార్టీకి ఎలాంటి నష్టం జరగదు. మక్బూల్ నాయకత్వంలో కదిరి నియోజకవర్గం మరింత బలపడుతుంది,అని తెలిపారు.ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు కొండకమర్ల ముస్తఫా, కొండ మల్లికార్జున, ఎంపీటీసీ హిమాదర్ రెడ్డి, రమణ రెడ్డి, ఎంపీటీసీ రమణ, మాజీ సర్పంచ్ శంకర, చంద్రమోహన్ రెడ్డి, చెరుకూరి గంగులప్ప, రెడ్డిపీరా,, అబ్దుల్ రసూల్, అమీర్, సుబ్రహ్మణ్యం, రమేష్ నాయక్, సూర్యనారాయణ, నరేంద్ర, బి.ఎస్. నిజాం, లక్ష్మీపతి, గౌస్ పీర్, తాహిర్, పోరెడ్డి హరినాథ్ రెడ్డి, అయూబ్, నాగమణి, ఫక్రుద్దీన్, సదుం గౌస్ పీర్, రామకృష్ణ, రమేష్, మొండెం రమణ రెడ్డి, బాబు రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, చంద్ర, ప్రకాష్, సాబ్జాన్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తన భూమిని కాజేయాలని చూస్తున్నారు.. రక్షణ కల్పించండి..

**రవీంద్రారెడ్డి వల్ల నాకు ప్రాణహాని ఉంది..**

**బాధితురాలు అనసూయమ్మ ఎస్పీకి విన్నపం**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** 2004-05 సంవత్సరంలో ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పొలం సర్వే నంబర్ 103-1లో ప్రభుత్వం తనకు 0.70 సెంట్ల భూమిని డిపట్టా ఇచ్చారని, అయితే ఆ భూమిని కాజేయాలని చూస్తున్నారని వృద్ధురాలు జిగంటి అనసూయ పేర్కొన్నారు. సోమవారం పీజీఆర్ఎస్‌లో జిల్లా ఎస్పీకి తన గోడును విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధురాలు జిగంటి అనసూయ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలోని అశోక్ నగర్‌కు చెందిన వైసీపీ పార్టీకి చెందిన కార్పొరేటర్ కార్పొరేటర్ కుమారుడు బి.రవీంద్రారెడ్డి ఈ భూమి అమ్మితే నాకు అమ్మాలి. లేకపోతే నీ అంతుచూస్తా లేదంటే ఇది ప్రభుత్వ భూమి కదా నాకు ఒక మూడు లక్షలు ఇవ్వు లేదంటే నిన్ను పూర్తిగా ఇబ్బందులకు గురిచేస్తానని చెప్పి తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రవీంద్రారెడ్డి దౌర్జన్యంగా నా భూమిని లాక్కోవాలనే ప్రయత్నం చేస్తూ.. నన్ను తీవ్రభయభ్రాంతులకు గురిచేస్తున్నారని, అంతేకాకుండా నాకు చెందిన భూమిని గూర్చి వివిధ మాధ్యమాలలో వివిధ గ్రూపులలో కూడా తప్పుగా ప్రచారం చేస్తున్నారన్నారు. ఈయన ఈరకంగా ఎంతో మందిని గతంలో కూడా ఇబ్బదులకు గురిచేశారని, రవీంద్రారెడ్డి నుండి తనకు ప్రాణహాని కూడా ఉందని, వృద్ధురాలు అయిన తనను ఇబ్బందులకు గురి చేస్తున్న రవీంద్రారెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని వేడుకున్నారు.



## కేజీబీవీ ఉద్యోగుల ఖాతాల్లో ఈపీఎస్, ఈఎస్ఐ జమచేయాలి

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** ఇ.పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ పేరిట దోపిడీ చేసిన కేజీబీవీ ఉద్యోగుల సొమ్మును వెంటనే ఉద్యోగుల ఖాతాల్లోకి జమచేయాలని కేజీబీవీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో వినతిపత్రం సమర్పించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష కె.జి.బి.వి.లలో పనిచేస్తున్న నాన్-టీచింగ్ సిబ్బంది ఇ.పి.ఎఫ్. ఇ.ఎస్.ఐ పేరుతో గత ఏజెన్సీలు దోపిడీ చేశాయి. వాటిని నాటి జిల్లా అధికారులు 83 లక్షలుగా నిర్ధారించారు. ఆయా ఏజెన్సీలు జిల్లా ప్రాజెక్టు అధికారి ఖాతాల్లోకి జమచేశారు. కానీ జిల్లా ప్రాజెక్టు అధికారులు నేటికి కె.జి.బి.వి. నాన్-టీచింగ్ సిబ్బంది ఖాతాల్లోకి జమచేయలేదు. ఇప్పటికే పలుమార్లు జిల్లా అధికారులను కలిసి విన్నవించుకున్నా కూడా ఎటువంటి స్పందన లేదన్నారు.